# కర్నూలు | నంద్యాల వార్త

12 ఏప్రిల్, 2025 | శనివారం | పేజీలు 4


## పారిశ్రామిక వేత్తలను ప్రొత్సహిస్తాం : మంత్రి టీజీ భరత్

- ఏలూరు జిల్లా తక్కెళ్ళపాడులో అమర్‌నాథ్ రైస్ ఇండస్ట్రీస్‌ను ప్రారంభించిన మంత్రి



**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టి పారిశ్రామికవేత్తలకు అన్నివిధాల ప్రొత్సాహం అందిస్తామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. ఏలూరు జిల్లా ద్వారాకా తిరుమల మండలం తక్కెళ్ళపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన అమర్‌నాద్ వినాయక కల్కి సాయి రైస్ ఇండస్ట్రీస్ ప్రారంభోత ్సవానికి మంత్రి టీజీ భరత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేయడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో మందికి ఉపాధి కలుగుతుందన్నారు. పరిశ్రమలు భవిష్యత్తులో విస్తరించేందుకు యాజమాన్యం ప్లాన్ చేసో ్తందన్నారు. దీంతో దాదాపు 600 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉన్నట్లు నిర్వాహకులు చెప్పారు. తమ కూటమి ప్రభుత్వం పెట్టుబడి దారులకు ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో అమర్‌నాథ్ రైస్ ఇండస్ట్రీస్ యజమానులు కోనా శ్రీనివాసరావు, కోనా హనుమాన్ బాబు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

### వార్తా ప్రభావం

## కీచకాధికారి.. సస్పెండ్..!

**కర్నూలు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఏడి గా పని చేస్తున్న శ్రీనివాసులును సస్పెండ్ చేస్తూ రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో మహిళా ఉద్యోగుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడంటూ వచ్చినా ఆరోపణల మేరకు ఆయనను సస్పెండ్ చేశారు. ఈ విషయంపై ఈ నెల నాలుగవ తేదీన "వార్తా" దినపత్రిక "విద్యాశాఖలో కీచకాధికారి" అనే శీర్షికతో ఒక కథనం ప్రచురించింది. ఆ కథనంపై స్పందించిన విద్యాశాఖ రాష్ట్ర కమిషనర్ తో పాటు రాయలసీమ ఆర్ జె డి శామ్యూల్ విచారణకు ఆదేశించారు. ఆ మేరకు నంద్యాల సమగ్ర శిక్ష కార్యాలయంలో పనిచేస్తున్న మహిళా అధికారులతో ఒక కమిటీని వేశారు . వారు కర్నూలు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో విచారణ జరిపారు. వారి విచారణలో వచ్చిన అంశాలతో రాష్ట్ర కమిషనర్ కు నివేదిక సమర్పించారు. "వార్తా" దినపత్రికలో వచ్చిన కథనంలోని అభియోగాలు వాస్తవమని తేలడంతో సదరు అధికారిపై చర్యలు తీసుకున్నారు. ఆ మేరకు ఆయనను సస్పెండ్ చేస్తూ శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. ఈ సంఘటనతో విద్యాశాఖలోని పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగులను వేధించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటే.. ఉద్యోగులు ప్రశాంత వాతావరణంలో పని చేయగలుగుతారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదే అంశంపై ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థి సంఘాలు విచారణ నిష్పక్షపాతంగా జరిగిందంటూ అభినందనలు తెలిపారు. ఏది ఏమైనా కీచక అధికారిపై వేటుపడంతో పై ప్రజాసంఘాలు హర్షం వ్యక్తం చేశారు.



# మహనీయుడు మహాత్మా పూలే : జిల్లా కలెక్టర్

: ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే 199 జయంతి వేడుకలు







**కర్నూలు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, సమాజ సేవకు తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిబా పూలే అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా కొనియాడారు. శుక్రవారం కర్నూలు నగరంలోని బిర్లా గేట్ వద్ద మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు , పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, బిసి, ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు, తదితరులు పూల మాలవేసి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 1827 సంవత్సరం ఏప్రిల్ 11 వ తేదీ పుట్టిన మహాత్మా జ్యోతిబా పూలే గురించి దాదాపు 198 సంవత్సరాల తర్వాత మాట్లాడుకుంటూ, ఈరోజు ఆయన జయంతి ని ఒక పండగలాగా రాష్ట్రమంతా, దేశమంతా చేసుకుంటున్నా మంటే, ఖచ్చితంగా ఆయన సమాజానికి ఎంతో మేలు చేసిన వ్యక్తి అని, అలాంటి మహనీయుని ఆశయాలకు అందరు పునరంకితం కావాలని కలెక్టర్ పేర్కొన్నారు.. 200 సంవత్సరాల క్రితం సమాజంలో అప్పుడున్నటువంటి అస్పృశ్యత, అంటరాని తనం, వర్ణ వ్యవస్థ లు, స్త్రీ విద్యను అవకాశం లేని పరిస్థితుల్లో సమాజంలో ఒక విప్లవాని తీసుకొని వచ్చారన్నారు.. ఇండియాలో సోషల్ రెవల్యూషన్ తీసుకొచ్చిన మొట్టమొదటి వ్యక్తి కాబట్టే, జ్యోతిబా పూలే ను సోషల్ రిఫార్మ్ రెవల్యూషన్ కి ఫాదర్ గా మనమందరం కొనియాడతామన్నారు.. విద్య, స్త్రీ విద్య, బాల్య వివాహాల నిర్మూలన కోసం ఆయన ఎంచుకున్న పంథా మొట్టమొదట ఒక సత్యశోధక్ సమాజాన్ని తీసుకొని సత్యాన్ని మీరు శోధించండి సత్యం ఏంటో తెలుసుకోండి సాంఘిక దురాచారాలకు దూరంగా ఉండండి అన్న సందేశాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లారన్నారు. ఎస్సీ, ఎస్టీ , బీసీ ల అభివృద్ధిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆయా కార్పొరేషన్ లకు బడ్జెట్ ఏర్పాటు చేయడం, స్వయం ఉపాధి పథకాలను అమలు చేస్తోందన్నారు.. బిసిలు, ఆర్థికంగా వెనుకబడిన వారికి, కాపు కార్పొరేషన్ ల ద్వారా స్వయం ఉపాధి పథకముల కింద 508 మందికి రూ. 11.77 కోట్లు ఇవ్వడం జరుగుతోందన్నారు.. కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు మాలోట్లాడుతూ మహాత్మా జ్యోతిబా పూలే కుల వివక్షను రూపుమాపాలనే లక్ష్యంతో పనిచేశారన్నారు. కుల, లింగ విభేదాలు లేకుండా అన్ని రంగాలు సమానంగా ఉండేలా పోరాడిన వ్యక్తి ఆయన అన్నారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే అంటరానితనం, కుల వ్యవస్థ, బాల్య వివాహాలు, నిరక్షరాస్యత ఎక్కువగా ఉండేదన్నారు.. వాటి నిర్మూలనకు ఎన్నో కార్యక్రమాలు తీసుకొచ్చారన్నారు. ఆయన బాల్యవివాహాలను నిర్మూలించి, వితంతు పునర్వివాహాలను ప్రోత్సహించడం జరిగిందన్నారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం నుండి బిసి, ఆర్థికంగా వెనుకబడిన వారికి, కాపు కార్పొరేషన్ ల ద్వారా స్వయం ఉపాధి పథకముల కింద 508 మంది లబ్ధిదారు లకు ఆర్థిక సహాయానికి సంబంధించిన 11 కోట్ల 77 లక్షల 50 వేల రూపాయల చెక్కును కలెక్టర్, కర్నూలు ఎంపీ, పాణ్యం ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు.. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కే.ఈ.ప్రభాకర్, రాయలసీమ యూనివర్సిటీ రిజిస్ట్రార్ విజయ్, బోయ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మురళి,బోయ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మంజునాథ్, కురువ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటరాముడు, నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ విజయ్, వాల్మీకి సంఘం స్టేట్ డైరెక్టర్ సంజమ్మ, రాష్ట్ర దళిత సమైక్య అధ్యక్షుడు శ్రీనివాసులు, వివిధ సంఘాల బీసీ, ఎస్సీ, ఎస్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావుపూలే.. ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- జిల్లా కలెక్టరు రాజకుమారి గణియా

**నంద్యాల, ఏప్రిల్ 11, ప్రభాతవార్త ప్రతినిధి** గొప్ప సంస్కర్త జ్యోతిరావు పూలే ఆశయసాధకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టరు జి.రాజ కుమారి పిలుపునిచ్చారు. శుక్రవారం నంద్యాల పట్టణ పద్మావతినగర్ సమీపంలో ఉన్న మహాత్మాజ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి కలెక్టరు నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దళితులు, మహిళలు, ఇతర వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి పూలే కృషి చేశారన్నారు. మత, వర్గ విభేదాలు లేకుండ అన్నివర్గాల సంక్షేమం కోసం పాటుపడిన మహనీయుడని కొనియాడారు. 1848లో ఆడపిల్లల విదా ్యభ్యాసం కోసం ఆయన సతీమణి సావిత్రిబాయిపూలేతో కలిసి పాఠశాలను ప్రారంభిం చారన్నారు. ఆడపిల్లలను విద్యావంతులను చేస్తే కుటుంబసభ్యులందరినీ విద్యావంతులను చేస్తుందని ఆనాడే పాఠశాలను ప్రారంభించారన్నారు. సతీమణితో కలిసి మహిళా విద్యావ్యవస్థకు పునాదివేశారన్నారు. ఆడపిల్లల చదువునకు శ్రీకారం చుట్టి అనేక గ్రంథాలు రచించారన్నారు. ఆ పుస్తకాలన్నీ విద్యార్థులు అభ్యసిస్తే మరిన్ని విషయాలు వెలుగుచూసే అవకాశముందని కలెక్టరు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘ నాయకులు రమణయ్యగౌడ్, శ్రీనివాసులు, పులికొండన్న, గుర్రప్ప, పృథ్వీరాజ్ యాదవ్, గుర్రంలక్ష్మి, విజయగౌరీ, జిల్లెల్ల శ్రీరాములు, పాల్గొన్నారు.



## అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన మహనీయుడు జ్యోతిరావుపూలే

–రాష్ట్రమంత్రి ఎన్ఎండి.ఫరూక్



**నంద్యాల, ఏప్రిల్ 11, ప్రభాతవార్త ప్రతినిధి:** బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి కృషి చేసిన సామాజిక దార్శనికుడు మహాత్మాజ్యోతిరావుపూలే అని రాష్ట్ర న్యాయ, మైనార్టీసంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి.ఫరూక్ అన్నారు. శుక్రవారం పూలే 199వ జయంతిని పురస్కరించుకుని నంద్యాల పట్టణ బొమ్మలసత్రం సమీపంలోని సమీకృత ప్రభుత్వ బిసి బాలికల వసతిగృహంలో బిసిసంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జయంతోత్సవసభలో మంత్రి ఫరూక్, జిల్లా కలెక్టరు జి.రాజకుమారితో కలిసి పూలే చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం మంత్రి ఫరూక్ మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, మహిళల విద్యాభివృద్ధికి కృషి చేసిన సంఘసంస్కర్త, మానవతావాది పూలే అని కొనియాడారు. కుల, లింగవివక్షతనకు తావులేకుండ అన్నివర్గాలకు విద్యను అందించాలని, విద్య ద్వారానే బలహీనవర్గాలు సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని పూలే భావించారన్నారు. అంటరానితనం, బాల్యవివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వ్యక్తిపూలే అన్నారు. మహిళలు చదువుకుంటేనే అసమానతలు తొలగిపోతాయని భావించి మొదట తన భార్య సావిత్రిబాయిని విద్యావంతురాలినిచేసిన గొప్ప ఆచరణవాది అని కొనియాడారు. సమాజ పునర్నిర్మాణానికి పూలేచేసిన కృషి చిరస్మరణీయమని మంత్రి ఎన్ఎండి.ఫరూక్ అన్నారు. జిల్లా కలెక్టరు రాజకుమారి మాట్లాడుతూ కులమతాలులేని సమాజం కోసం పూలే కృషి చేశారని అన్నారు. ఈనెలలో 5న డా.బాబుజగజ్జీవన్, 11న మహాత్మాజ్యోతిరావుపూలే, 14న అంబేడ్కర్ జయంతితో ఒకనెలలో ముగ్గురు మహనీయుల జయంతి వేడుకలు జరుపుకొంటున్నామన్నారు. ఈ జయంతోత్సవాలను వసతిగృహాల్లోనే నిర్వహించాలని రాష్ట్రప్రభుత్వం జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారిచేసిందన్నారు. ఈనెల 14న డా.బిర్.అంబేడ్కర్ జయంతిని సాంఘికసంక్షేమవసతి గృహంలో నిర్వహిస్తామన్నారు. ఎన్ని ఆటుపోట్లు వచ్చినా తట్టుకుని పూలే లక్ష్యసాధనకు కృషిచేశారన్నారు. స్త్రీవిద్యాభివృద్ధికి పూలే చేసిన కృషి గొప్పదన్నారు. 1848లో బాలికల పాఠశాలను ప్రారంభించి అందులో ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలేను ప్రోత ్సహించారన్నారు.కులవివక్షతకు వ్యతిరేకంగా జరిగిన ఒక సంఘటనను కలెక్టరు వివరిస్తూ తమిళనాడు నుంచి వచ్చిన ఒక మహిళ వారిపిల్లలను పాఠశాలలో చేర్పించే సమయంలో మీ కులం ఏమిటి అని పాఠశాల సిబ్బంది అడుగగా నోక్యాస్ట్ అని చెప్పారని, అప్పుడు పాఠశాలలో చేర్చుకోవడానికి నిరాకరించగా న్యాయంకోసం హైకోర్టు, సుప్రీంకోరు ్టను ఆశ్రయించగా న్యాయస్థానం ఆదేశాలమేరకు నోక్యాస్ట్ సర్టిఫికెటు ఇవ్వాలని తహశీలాల్దర్లకు ఆదేశాలు అందాయనా ్నరు. ఈ ఏడాది బిసి కార్పొరేషన్ ద్వారా 2156 రుణాలు, ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా 954 రుణాలు, మైనార్టీ కార్పొరేషన్ ద్వారా 1920 రుణాలు ఇచ్చి వారికి స్వయం ఉపాధిరుణాలు మంజూరు చేశామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా 514యూనిట్ల లబ్ధిదారులకు అనుమతులు మంజూరు చేస్తూ రూ.12కోట్ల 37లక్షల 50వేలు సబ్సిడీ అందరి సహకారంతో మంజూరైందన్నారు. ప్రభుత్వ బిసి బాలికల వసతి గృహంలో టాయిలెట్లు, తాగునీరు, ఫ్లోరింగ్ సమస్య ఉండగా యూనియన్ బ్యాంకు ముందుకు వచ్చి టాయిలెట్లసమస్యను పరిష్కరించి నందుకు కలెక్టరు వారికి అభినందనలు తెలిపారు. 15రోజుల్లో మిగిలిన సమస్యలను పూర్తిచేస్తామని ఆమె తెలిపారు. బిసి ఈడబ్ల్యుఎస్, కాపు కార్పొరేషన్ ద్వారా 514మంది లబ్దిదారులకు స్వయం ఉపాధి క్రిందా రూ.1.37కోట్ల మెగా చెక్కును అందజేశారు. అనంతరం వసతి గృహంలో మరమ్మత్తులు చేసిన టాయిలెట్లను మంత్రి, జిల్లా కలెక్టరు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘాల నాయకులు యాదవ కార్పొరేషన్‌డైరెక్టర్ వెంకటే శ్వర్లు, నాగశేషు యాదవ్,గోవిందనాయుడు, గుర్రంలక్ష్మిగౌరి, బోయరామక్రిష్ణ, ఇతర సంఘాల నాయకులు తదితరులు ప్రసంగించారు. బిసి సంక్షేమ అధికారి ఆర్,ఓబులేసు, బిసి కార్పొరేషన్ ఇడి జాకీర్,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సార్బీసీ కెనాల్‌ను పరిశీలించిన మంత్రి బీసీ

**బనగానపల్లెరూరల్, ఏప్రిల్11, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గల ఎస్సార్బీసీ కెనాల్‌ను రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి శు క్రవారం పరిశీలించారు. ఈ మేరకు కెనాల్‌లో చేపట్టిన జంగిల్ క్లియరెన్స్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అలాగే కెనాల్ మరమ్మతులు కూడా పూర్తి చేయాలని మంత్రి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే బనగానపల్లె-నంద్యాల రహదారిలో గల పండ్లాపురం గ్రామ పరిధిలోని నేషనల్ హైవే కల్వర్టును మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా



మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ నాణ్యతలో ఎలాంటి రాజీ పడకుండా త్వరితగతిన పనులను పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తమ్మడపల్లెలో అంగన్‌వాడీ స్కూల్‌ను ఏర్పాటు చేస్తాం - బీసీ ఇందిరారెడ్డి

**బనగానపల్లెరూరల్, ఏప్రిల్11, ప్రభాతవార్త:** ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తమ్మడపల్లె గ్రామంలో దోబీఘాట్, అంగన్‌వాడీ స్కూల్‌ను త్వరలోనే ఏర్పాటు చేస్తామని రా ష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సతీమణి, రా ష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు శుక్రవారం బనగానపల్లె మండలంలోని తమ్మడపల్లె గ్రామాన్ని బీసీ ఇందిరారెడ్డి సందర్శించారు. ఇందులో భాగంగానే గ్రామ సచివాలయం వెనుక ఉన్న అపరిశుభ్రత కారణంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సచివాలయ సిబ్బంది, స్థానిక ప్రజలు బీసీ ఇందిరారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. అలాగే ఎన్నికల ముందుకు తమ్మడపల్లె గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రజకులకు దోబీఘాట్, అంగన్‌వాడీ స్కూల్‌ను ఏర్పాటు విషయమై మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే నిర్మిస్తామని బీసీ ఇందిరారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు, బీసీ అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# సామాన్యులపై గ్యాస్.. భారం..!

- సిలిండర్‌పై రూ.50 పెంపు
- ప్రజలపై రూ.5 కోట్లు అదనపు భారం
- డెలివరీ చార్జీల పేరుతో రూ.50 నుంచి రూ.100 వరకు వసూళ్లు



**గ్యాస్ ధర పెంచడంతో సామాన్య ప్రజలపై బండబాదుడు పడింది. కేంద్ర భ్రుత్వం ఒకేసారి రూ.50 పెంచడంతో గృహ వినియోగదారులకు సిలిండర్ ధర రూ.920కు చేరింది. కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సుంకం పేరుతో గ్యాస్ సిలిండర్ పెంచుతూ పోతుండడంతో సామాన్యులపై భారం పడుతూనే ఉంది. తాజాగా గ్యాస్ ధర రూ.50 పెరగడంతో రూ.870గా ఉన్న సిలిండర్ ధ రూ.920కు చేరింది. ధరలను అదుపులో పెట్టాల్సిన కూటమి ప్రభుత్వం పట్టీపట్టనట్లు వ్యవహరిస్తుందని పలువురు విమర్శిస్తున్నారు. సాధారణంగా గ్యాస్ ధర పెరిగే కొద్దీ సబ్సిడీ మొత్తం కూడా పెరగాల్సి ఉంది. హాలహర్వి మండలంలోని 15 గ్రామ పంచాయతీల్లో దాదాపు 10 వేల ఌది గ్యాస్ వినియోగదారులు ఉన్నారు. ప్రభుత్వం గ్యాస్ ధధ రూ.50 పెంచడంతో సామాన్య ప్రజలపై రూ.5 కోట్ల వరకు భారం పడనుంది. దీంతో మండల ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు.**

**హాలహర్వి, ఏప్రిల్11, ప్రభాతవార్త :**

**- రూ.5 కోట్లు అదనపు భారం**

గ్యాస్ సిలిండర్ ధర పెంచడంతో ప్రజలపై రూ.5 కోట్లు అదనపు భారం పడుతోంది. సాధారణంగా గ్యాస్ సరాసరి 60 రోజులకు ఒక గ్యాస్ సిలిండర్ కొనుగోలు చేస్తున్నారు. మండలంలోని దాదాపు 15 వేల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. వీటిలో దీపం పథకం కనెక్షన్లు కూడా ఉన్నాయి. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధర అదనంగా రూ.50 పెంచడంతో సామాన్య ప్రజలపై పెనుభారం పడి ంది. గృహ వినియోగదారులు సిలిండర్ బుకింగ్ చేసే సమయంలో బుకింగ్ ధర కంటే అదనంగా నగదు వసూళ్లు చేస్తున్నట్లు వినియోగదారులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం గ్యాస్ ధర పెంచి బాదుతుంటే ఏజెన్సీ నిర్వాహకులు డెలివరీ చార్జీలు అదనంగా వసూళ్లు చేస్తున్నారని మహిళలు వాపోతున్నారు.

**- డెలివరీ పేరుతో దోపిడీ**

మండలంలోని 15 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు 15 కి.మీ. వరకు ఫ్రీ సరఫరా చేయాల్సి ఉంది. అయితే ఏజెన్సీ నిర్వాహకులు డెలివరీ పేరుతో అదనంగా రూ.50 నుంచి రూ.100 వరకు డెలివరీ చార్జీలు వసూలు చేస్తున్నట్లు ఆరోపనలు వినిపిస్తున్నాయి. మండలంలోని బాపురం, అర్ధగేరి, మాచనూరు, పచ్చారపల్లి గ్రామాలు మండలకేంద్రానికి ఐదు కి.మీ. దూరంలోనే ఉన్నాయి. వినియోగదారులు సిలిండర్ బుకింగ్ చేసిన తర్వాత ఫ్రీ సిలిండర్ డెలివరీ చేయాలి. అయితే ఏజెన్సీ నిర్వాహకులు రూ.50 డెలివరీ చార్జీలు వసూలు చేస్తున్నట్లు సమాచారం. అంతేగాకుండా బాపురం, గూళ్యం, అర్ధగేరి గ్రామాల్లో కొంతమంది దళారులతో ఏజెన్సీ నిర్వాహకులు కుమ్మక్కై అధిక ధరలకు బ్లాక్‌లో సిలిండర్‌లు విక్రయిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులపై గ్రామాల్లో బ్లాక్‌లో సిలిండర్లు విక్రయించే దళారులపై చర్యలు తీసుకోవాలిన ప్రజలు కోరుతున్నారు.

**గ్యాస్ ధర పెరగడంతో భారం పడుతోంది**
**- గౌసియా,**

ఎన్నడూ లేనివిధంగా ప్రభుత్వం గ్యాస్ ధర రూ.50 పెంచడం సామాన్య ప్రజలపై భారం పడుతుంది. ప్రస్తుతం గ్యాస్ సిలిండర్ ధర రూ.870గా ఉంది. రూ.50 పెంచడంతో రూ.920 అయ్యింది. ప్రతిసారీ గ్యాస్ ధర పెంచితే సామాన్య ప్రజలు ఎలా బతకాలి.

**కట్టెల పొయ్యినే నయం - శేఖమ్మ,**

గ్యాస్ సిలిండర్ ధర ఒకేసారి రూ.50 పెంచడం దారుణం. గ్యాస్ సిలిండర్ ధర పెంచడంతో ప్రస్తుతం సిలిండర్ ధర రూ.920కి చేరింది. సామాన్య ప్రజలు సిలిండర్ కొనలేరు. కట్టెల పొయ్యినే నయం అనిపిస్తోంది. నిత్యావసర సరుకుల ధరల పెరిగి అల్లాడిపోతుంటే మళ్లీ గ్యాస్ ధర పెంచడం దారుణం.

**గ్యాస్ సిలిండర్ ధరను తగ్గించాలి**
**- నారాయణస్వామి, సీపీఎం**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయి. నిత్యావసర సరుకుల ధరలు పెంచడమేగాకుండా ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధర పెంచడం ఎంతవరకు సమంజసం. ఒకేసారి సిలిండర్‌పై రూ.50 పెంచడం ఎంతవరకు న్యాయం. గ్యాస్ ధరలు పెంచడంతో పేద ప్రజలను కష్టాల్లో నెట్టడమే. ధరలు తగ్గించకపోతే ఉద్యమం చేస్తాం.

## కులవ్యవస్థ నిర్మూలనకు కృషి చేసిన మహోన్నత వ్యక్తి జ్యోతిరావుపూలే

- జిల్లా ఎస్‌పి అదిరాజ్‌రాణాసింగ్

**నంద్యాల, ఏప్రిల్ 11, ప్రభాతవార్త ప్రతినిధి** కులవ్యవస్థ నిర్మూలనకు కృషి చేసిన మహోన్నత వ్యక్తి జ్యోతిరావుపూలే అని జిల్లా ఎస్‌పి అధిరాజ్‌సింగ్‌రాణా కొనియాడారు. జిల్లా ఎస్‌పి అధ్యక్షతన జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం జ్యోతిరావుపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పూలే చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిలా ్ల ఎస్‌పి మాట్లాడుతూ జ్యోతిరావుపూలే భారతీయ సామాజిక కార్యకర్త, వ్యాపారవేత్త, సంఘసంస్కర్త, రచయిత, అంటరానితనం నిర్మూలనకు కృషిచేసిన గొప్పవ్యక్తి అని ప్రశంసించారు. పూలే తండ్రి, మేనమామలు పూల వ్యాపారం చేయడంతో కుటుంబానికి పూలే అనే పేరువచ్చిందన్నారు. జ్యోతిరావు 9నెలల వయసులోనే తల్లి మరణించిందన్నారు. ఆర్థికపరిస్థితి సరిగా లేకపోవడంతో చిన్నతనంలోనే చదువును ఆపివేయాలి ్స వచ్చిందన్నారు. పొలంలో పనిచేస్తూ తండ్రికి సహాయం చేస్తూ 1841లో పూలే పూణెలోని సా ్కటిష్ మిషన్స్ హైస్కూల్‌లో అడ్మిషన్ పొందారన్నారు. 1847లో విద్యాభ్యాసం పూర్తి చేశారన్నారు. పూలే19వ శతాబ్దపు ప్రముఖ సంఘసంస ్కర్త, దేశంలో ఉన్న కుల-నిబంధనలకు వ్యతిరేకంగా ఉద ్యమానికి నాయకత్వం వహించారన్నారు. ఆడపిల్లల చదువుకోసం భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి కృషి చేశారన్నారు. వితంతువుల దయనీయస్థితిని గ్రహించి అప్పట్లోనే ఆశ్రమాన్ని స్థాపించారన్నారు. బాల్యవివాహాలకు వ్యతిరేకంగా పనిచేశారన్నారు. పెద్దవయసులో ఉన్న పురుషులను వివాహం చేసుకోవడంతో యుక్తవయసు రాకముందే వితంతువులుగా మారి కుటుంబమద్దతులేకుండ పోవడంతో అలాంటి వారికోసం ఆశ్రమాన్ని ఏర్పాటుచేశారన్నారు. ఒకవ్యాపారవేత్తతో పాటు మున్సిపల్ కార్పొరేషన్‌కు సాగుదారు, కాంట్రాక్టరుగా పనిచేశారు. 1876-1883మధ్య పూనా మున్సిపాల్టీకి కమీషనర్‌గా పనిచేశారని జిల్లా ఎస్‌పి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి ఎన్.యుగంధర్‌బాబుబ, అసిస్టెంట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కృష్ణారెడ్డి, కవిత, సాయుధబలగాలు పాల్గొన్నాయి.




# బడి మానేసిన పిల్లలను తిరిగి బడిలోకి..

**-కోసిగిలో 154 మంది పిల్లలను బడిలోకి చేర్పించిన డీఈవో..**

**కోసిగి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త**

ఈ విద్యా సంవత్సరంలో బడికి రాకుండా బడి మానేసిన పిల్లలను గుర్తించి జిల్లా విద్యాశాఖాధికారి సామేల్‌పాల్ ఆధ్వర్యంలో తిరిగి బడిలోకిచేర్పించారు..శుక్రవారం ఒక్క కోసిగిలోనే 154 మంది పిల్లలను బడిలోకి చేర్పించారు..స్పెషల్ డ్రైవ్ కింద ప్రభుత్వం ఆదేశాలు మేరకు కర్నూలు జిల్లాలోఎక్కువ శాతం పిల్లలు డ్రాపౌట్ అవుతున్నట్లు గుర్తించి ప్రత్యేకంగా వారికి అవగాహన కల్పించి తిరిగి బడిలోకి చేర్చేలా చర్యలు తీసుకున్నా రు.ఈ మేరకు జిల్లా విద్యాధికారి సామేల్‌పాల్ నేతృత్వంలో ఎంఈవో-2 శోభారాణి, బాలుర ఉన్నత పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం ఖలీల్ అహ్మద్,ఆజంపాపురం హైస్కూల్ హెచ్ఎం. బందేనవాజ్‌లు డ్రాపౌట్ పిల్లలను చేర్పించేందుకు కృషి చేసినట్లు తెలిపారు..కాగా ఇంకా మండలంలో ఇంకాఎంతమంది బడి బయట పిల్లలు ఉన్నారనేది ప్రశ్నగా మారింది..ఎంఈవోలు ఇద్దరు ఉన్నప్పటికీ పిల్లలను బడికి రప్పించే విషయంలో అనాసక్తికలిగి ఉన్నట్లు తెలుస్తోంది.. కనీసం పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కూడ గ్రామాల్లో తల్లిదండ్రులకు అవగాహనకల్పించకపోవడం విశేషం..ఇలా జిల్లాస్థాయి అధికారులు వచ్చినప్పుడు మాత్రమే తూతూ మంత్రంగా పిల్లలను పిలిపించుకుని అధికారులకు చూపించి చేతులు దులుపుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.. ఏదీ ఏమైనా అధికారులు, ఉపాధ్యాయులు అంకితభావంతో విధులనునిర్వహిస్తేనే తప్ప సంపూర్ణ అక్షరాస్యతను సాధించలేరనేది నగ్నసత్యం..




## కౌలు రైతులు కౌలు కార్డులు తీసుకోండి

**ఆత్మకూరు,ఏప్రిల్11,ప్రభాతవార్త:** కౌలు రైతులు తమ గ్రామాలలో రైతు సేవ కేంద్రాల్లో, గ్రామ రెవెన్యూ అధికారుల వద్ద కౌలు కార్డులు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆధార్‌కార్డు, భూసంబందిత రికార్డులను తీసుకొని అధికారుల వద్దకు వెళ్లి కౌలు కార్డులు పొందాలని తెలిపారు. మండలంలో 900మందికి పైగా కౌలు రైతులు ఉన్నారని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఘనంగా జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు

**కౌతాళం, ఏప్రిల్11, ప్రభాతవార్త:** మండలంలోని ఎర్రగేరి హైస్కూల్ స్కౌట్ విద్యార్థులు, హెచ్ఎం రమేష్‌నాయుడు, పీడీ రాము ఆధ్వర్యంలో శుక్రవారం మహాత్మజ్యోతిరావుపూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతిరావుపూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల అభివృద్ధి కోసం పాటుపడి, సామాజిక అసమానతలను తొలగించి గొప్ప భారతీయ ఆలోచనపరుడు, రచయిత, తత్వవేత్త, సామాజిక కార్యకర్త, కుల వ్యతిరేక సంఘసంస్కర్త జ్యోతిరావుపూలే అని చెప్పారు. ఆయన సేవలు మరువలేనివన్నారు. ప్రతిఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు రిజిస్ట్రేషన్ సేవలు వినియోగించుకోండి

**ఆత్మకూరు,ఏప్రిల్11,ప్రభాతవార్త:** నేడు రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు సెలవు లేదని సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆత్మకూరు సబ్ రిజిస్టర్ అబ్దుల్ కరీం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు నేడు శనివారం ఏప్రిల్ 12న ఉదయం 11గంటల నుండి సాయంత్రం 5.30గంటల వరకు రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్టర్ కార్యాలయాలు పనిచేస్తాయని అన్నారు. ప్రజలు శాఖకు సంబందించి రిజిస్ట్రేషన్ సహా అన్ని సేవలు పొందవచ్చన్నారు.

## శివభాష్యం గౌడ్ వర్ధంతి వేడుకలు

**ఆత్మకూరు,ఏప్రిల్11,ప్రభాతవార్త:** మండలంలోని కొట్టాలచెరువు గ్రామ వద్ద గల వరదరాజులు ప్రాజెక్టు నిర్మాత శివభాష్యం గౌడ్ వర్ధంతి వేడుకలను కుటుంబ సభ్యులు నిర్వహించారు. కొన్ని వేల పొలాలకు నీరు అందేలా అహర్నిశలు కృషి చేసి అలుపెరగని పోరాట వీరుడని కుటుంబ సభ్యులు తెలిపారు. అధికారులతో పాలకులతో పోరాటం చేసి ఆయన కృషి వల్ల వరదరాజులు ప్రాజెక్టు నిర్మించబడిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామాల రైతులు, శివభాష్యం గౌడు కుమారులు, కోడళ్లు, మనవలు బంధువులు పాల్గొన్నారు.

## కుల వ్యవస్థపై మొదట పోరాటం చేసిన వ్యక్తి మహాత్మపూలే

**కర్నూలు విద్య, ఏప్రిల్ 11, ప్రభాతవార్త**

మహాత్మజ్యోతిరావు పూలే కుల వ్యవస్థపై మొదటిపోరాటం చేసిన వ్యక్తి అని ఆయన లేకపోతే అణగారిన వర్గాల వారు ఇప్పటికీ విద్య, వైద్యానికి దూరంగా ఉండేవారని క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా.కట్టా వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శుక్రవారం పూలే జయంతి సందర్భంగా ఆయనచిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కులం పేరుతో తరతరాలు అణచివేతకు గురవుతున్న బడుగు, బలహీనవర్గాల ప్రజలకు తాను అండగా నిలవాలనుకున్నారు. అందరికిచదువు ఎంతో అవసరమని పాఠశాలలను రూపొందించారు. స్త్రీలకు ఆత్మస్థైర్యం కల్పించి వారి హక్కుల కోసం పోరాడి సాధికారత కల్పనకు కృషిచేసిన మహనీయుడు పూలే. క్లస్టర్ యూనివర్సిటీ సిల్వర్ జూబ్లీ కళాశాల ప్రిన్సిపాల్ డా.వి.వి.ఎస్ కుమార్‌మాట్లాడుతూ సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడైన జ్యోతిరావు గోవిందరావు పూలే మహారాష్ట్రలోని సతారా జిల్లాలోని వ్యవసాయ కుటుంబంలో 1827 ఏప్రిల్ 11న జన్మించారని ఈయన ఏడాదిలోపే పూలే తల్లి మరణించిందని ఆయన తండ్రి గోవిందరావు కూరగాయలు అమ్మి వారి కుటుంబాన్ని పోషించేవాడని కాలక్రమేణ భారతదేశంలో పిష్వా పరిపాలన ప్రారంభం అవడంతో దీంతో ఆకాలంలో కూరగాయాల వ్యాపారం మానేసి పూలవ్యాపారం మొదలుపెట్టారు. పూలే తండ్రి ఆ పూలవ్యాపారం చేస్తుండడం వల్ల వారి ఇంటిపేరు పూలేగా మారిందని వివరించారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు, డా.ఎల్లా కృష్ణ, డా. అనుషా, డా.విమల, డా.సవితాదేవి, డా.జానకిరామయ్య, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆస్తిపన్ను వడ్డీపై 50 శాతం రాయితీ

**ఆళ్లగడ్డ, ఏప్రిల్ 11, ప్రభాతవార్తః** ఆళ్లగడ్డ పురపాలక సంఘ పరిధిలోని ప్రజలు ఆస్తి, ఖాళీ స్థలం పన్నును ఏకమొత్తంగా చెల్లించిన వారికి వడ్డీపై 50 శాతం రాయితీ ఇస్తున్నామని ఆళ్లగడ్డ మున్సిపల్ కమిషనర్ కిశోర్ శుక్రవారం తెలిపారు. ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వుల ప్రకారం 2024-25 సంవత్సరానికి సంబంధించిన ఆస్తిపన్ను వడ్డీపై 50 శాతం రాయితీ ఈనెల 30లోపు చెల్లించిన వారికి మాత్రమే అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పన్ను చెల్లించి ఆళ్లగడ్డ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు.

## రెవెన్యూ, భూ సమస్యలను త్వరగా పరిష్కరించాలి

**- రెవెన్యూ అధికారులను కోరిన బీజేపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష్ణ**

**కౌతాళం, ఏప్రిల్11, ప్రభాతవార్త;** పల్లెకు పోదాం... గావ్ ఛలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా బీజేపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష్ణ శుక్రవారం కౌతాళం తహసీల్దార్ కార్యాలయంలో అధికారులను కలిశారు. మండలంలో రెవెన్యూ సమస్యలు, భూ సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను కోరారు. ప్రజలకు వివిధ గ్రామాల రెవెన్యూ అధికారులు అందుబాటులో ఉండాలని, ప్రజా సమస్యలను త్వరగా పరిష్కరించాలని తహసీల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షులు యంకన్న,గ్రామ నాయకులు పాల్గొన్ననరు.

## ఇంటి పన్నుల చెల్లింపు రాయితిలను సద్వినియోగం చేసుకోండి

**ఆత్మకూరు,ఏప్రిల్11,ప్రభాతవార్త:** పురపాలక ప్రజలు ఇంటి, ఖాళీస్థలం పన్నులు చెల్లింపు రాయితిలను సద్వినియోగం చేసుకోవాలని ఆత్మకూరు మున్సిపల్ కమీషనర్ రమేష్‌బాబు అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భవనములకు సబందించి 2025 - 2026 సంవత్సరం నివాస, నివాసేతర భవన యాజమానుదారులు పన్నులు ఏప్రిల్ 30వ తేదిలోపు చెల్లించన యడల 5శాతం రాయితీ కలదన్నారు. పాత బకాయిలు ఏఫ్రిల్ 30వతేది లోపల చెల్లించన యెడల వడ్డిపై 50శాతం రాయితీ కలదన్నారు. కావున ఆత్మకూరు పుర ప్రజలు ఈ అవకాశాని వినియోగించుకోవలసినదిగా తెలియజేశారు.

## రైతులు ఎదుర్కోంటున్న సమస్యలు పరిష్కారించాలి

**పత్తికొండ,ఏప్రిల్ 11,ప్రభాతవార్త:** రైతులు ఎదుర్కోంటున్న సమస్యలను వెంటనే పరిష్కారించాలని ఏపి రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు పి.రామచంద్రయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం కొండగేరిలో ఏఐకెఎస్ 90వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు 1936లో ఏప్రిల్ 11న ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలోఏఐకెఎస్ ఆవిర్భవించిందని ఆనాటి నుండి నేటి వరకు రైతులు ఎదుర్కోంటున్న సమస్యలపై అనేక ఉద్యమాలు చేపట్టడం జరిగిందన్నారు. కేంద్రంలో మోడీ అనుసరిస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాల వలన వ్యవసాయం సంక్షభంలో కూరుపోయిందన్నారు. వ్యవసాయ రంగాన్ని కాపాడాల్సిన అవశ్యకత ఏర్పడిందన్నారు,. రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధరకు పార్లమెంట్‌లో చట్టం తీసుకురావాలని, పంట పెట్టుబడికి బ్యాంకుల్లో తీసుకున్న అన్ని రకాల పంట ఋణాలను పూర్తిగా మాఫీ చేయాలని డిమాండ్ చేశరు. రైతుల ఆత్మహాత్యలనునివారించి 60 ఏళ్ళు నిండినన ప్రతిరైతుకు నెలకు రూ.10వేల పెన్సన్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి.సురేంద్రకుమార్, డి.రాజాసాహెబ్, గౌరవ అధ్యక్షుడు కారన్న, నాగిరెడ్డి, ఎం.కె.శ్రీరాములు, రాజప్ప, రైతులు పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీ జ్యోతిరావుపూలే సేవలు మరువలేనివి

**ఆదోనిలీగల్, ఏప్రిల్11, ప్రభాతవార్త;** మహాత్మాగాంధీ జ్యోతిరావుపూలే సేవలు మరువలేనివని ఆదోని ఎమ్మార్పీఎస్ మాజీ మండల గౌరవాధ్యక్షులు బైచిగేరి తిమ్మన్న మాదిగ, దిబ్బనకల్ ఉసేనప్ప మాదిగ పేర్కొన్నారు. ఈ మేరకు మహాత్మాగాంధీ జ్యోతిరావుపూలే 198వ జయంతి సందర్భంగా శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జ్యోతిరావుపూలే బడుగు, బలహీనవర్గాల ప్రజల ఆశాజ్యోతి అని, దేశంలో నేడు అన్ని వర్గాల ప్రజలు ఆనందోత్సవాల మధ్య ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని అర్హతలతోపాటు అందరికీ విద్య, అందరికీ సంక్షేమ ఫలాలు అందేలా దేశ ప్రజల అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప వ్యక్తి అని ఆయన సేవలను కొనియాడారు. అనంతరం పలువురు నాయకులు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాదాసు, జగన్, గుమ్మల బాలస్వామి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమయపాలన పాటించాలి

**- జిల్లా పంచాయతీ అధికారి**

**చాగలమర్రి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని జిల్లా పంచాయతీ అధికారి జమీవుల్లా ఆదేశించారు. శుక్రవారం మండలంలోని మద్దూరు సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి వివిధ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారంలో సచివాలయ సిబ్బందే కీలకమన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి మనపై నమ్మకం కలిగేలా పనిచేయాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి4సర్వే , మ్యాన్ మిస్సింగ్ సర్వే, ప్రజాసమస్య పరిష్కార వేదికపై ప్రజాభిప్రాయ సేకరణలపై సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసుకుని పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చిన్నబ్బి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 13న దొర్విచెంచులక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రతిష్ఠ వేడుకలు

**- 14న వృషభరాజముల బలప్రదర్శన పోటీలు**

**రుద్రవరం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన రుద్రవరం సమీపంలోని అటవీప్రాంతంలో వెలసిన దొర్విచెంచులక్ష్మీనరసింహస్వామి ఆలయప్రతిష్ఠ వేడుకలను ఈనెల 13న ప్రారంభిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కొన్ని దశాబ్దాల క్రితం నిర్వహించిన దొర్విచెంచులక్ష్మీనరసింహస్వామి ఆలయం మరమ్మత్తులకు గురికావడంతో రుద్రవరం గ్రామానికి చెందిన కొందరు యువకులు ఆలయాన్ని మరమ్మత్తులు చేపట్టేందుకు ముందుకు వచ్చారు. దాతలసహకారంతో ఆలయాన్ని అంగరంగవైభవంగా నూతనంగా నిర్మిస్తున్నారు. ఈనెల 13నుంచి 15వరకు ఆలయ ధ్వజశిఖర, కలశ సుబ్రమణ్యనాగప్రతిష్ఠ మహోత్సవంను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. సందర్భంగా ఈనెల 14న ఆరుపండ్ల విభాగం వృషభరాజముల బలప్రదర్శన పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శుక్రవారం తెలిపారు. విజేతలకు మొదటి బహుమతి రూ.30వేలు, రెండవబహుమతి రూ. 20వేలు, మూడవబహుమతి రూ.15వేలు, నాలుగవబహుతి రూ. 10వేలు, ఐదవబహుమతి రూ. 5వేలు అందజేస్తామన్నారు. కమిటీ ఆధ్వర్యంలో గుండు ఎత్తు పోటీలను నిర్వహిస్తున్నారు. ఇందులో మొదటి బహుమతి రెండుతులాలవెండి, రెండవబహుమతి ఒక తులం వెండిని అందజేస్తారు. వివరములకు 9441040694,9912930230 సెల్‌నెంబర్లకు సంప్రదించాలని నిర్వాహకులు కోరుతున్నారు.

## శ్రీ చౌడేశ్వరిదేవికి వైభవంగా పల్లకి మహోత్సవం

**బనగానపల్లెరూరల్, ఏప్రిల్11, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయం నందు శుక్రవారం సందర్భంగా వైభవంగా పల్లకి మహోత్సవం నిర్వహించారు. ఈ మేరకు వేకువజామునే గర్భాలయంలో కొలువుదీరిన అమ్మవారి మూలవిరాట్‌కు కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం సాయంకాలం అమ్మవారి ఉత్సవమూర్తిని అందంగా అలంకరించి పల్లకి నందు కూర్చుండజేసి ఆలయ ప్రాంగణంలో శాస్రోక్తంగా మరియు వైభవోపేతంగా పల్లకి మహోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు అమ్మవారి తీర్థప్రసాదాలను ఆలయ అర్చకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారిణి జి.కామేశ్వరమ్మ, ఆలయ అర్చకులు, వేదపండితులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## టిడిపి సభ్యత్వ కార్డుల పంపిణీ

**చాగలమర్రి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన చాగలమర్రి మెయిన్‌బజారులోని టిడిపి కార్యాలయంలో బూత్ ఇంచార్జిలకు టిడిపి సభ్యత్వనమోదు కార్డులను టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎంఎస్.అన్సర్‌బాష శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి ఐడి కార్డులను అందజేస్తున్నామన్నారు. చాగలమర్రి పట్టణంలో 19వ బూతు ఇంచార్జిలకు కార్డులను అందజేశామన్నారు.సభ్యత్వం తీసుకున్న వారి ఇంటింటికి వెళ్లి కార్డులను అందజేస్తున్నామన్నారు. సభ్యత్వ నమోదు వల్ల బీమా వర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి ముల్లాఅజీమ్, టిడిపి నాయకులు జెట్టినాగరాజు, హనీఫ్, కొలిమిసోను, నూర్‌బాష, బషీర్, ఇంతియాజ్, రాజేష్, టిడిపి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన మహానుభావుడు పూలే

**రుద్రవరం, ఏప్రిల్ 11,ప్రభాతవార్త :** అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలన మహిళోద్దరణతో పాటు అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషిచేసిన మహానుభావుడు మహాత్మాజ్యోతిరావు పూలే అని ఆదర్శపాఠశాల ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు కొనియాడారు. ఆదర్శపాఠశాలలో శుక్రవారం మహాత్మాజ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఉపాధ్యాఉలు, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, వైస్‌ప్రిన్సిపాల్ సురేష్‌కుమార్‌తో పాటు ఉపాధ్యాయులు మాట్లాడుతూ 1873 సెప్టెంబరు24న పూలే అనుచరులతో కలిసి దిగువ కులాల ప్రజల సమాన హక్కులు పొందడానికి సత్యశోధక్ చేశాడని తెలిపారు. సామాజిక సంస్కరణ ఉద్యమంలో పూలే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించడం జరిగిందనా న్నరు. పూలే భార్య సావిత్రిబాయి పూలే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకురాలని తెలిపారు. మహిళలకు అలాగే తక్కువ కులాల ప్రజలకు విద్యను అందించే ప్రయత్నాలకు పూలే ప్రసిద్ది చెందాడన్నారు. అలాగే బాలికలకు విద్యను అందించడం కొరకు మొట్టమొదటి పాఠశాలను పూణేలో ప్రారంభించి మహిళల ఎదుగుదలకు కృషిచేశారని తెలిపారు. వితంతువుల కొరకు ప్రత్యేకంగా ఒక ఆశ్రమాన్ని స్థాపించాడన్నారు. విద్యార్థినీ విద్యార్థులు, నేటియువత పూలే అడుగుజాడల్లో నడవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వెంకటసుబ్బారెడ్డి మృతి బాధాకరం

**బనగానపల్లెరూరల్, ఏప్రిల్11, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక కరణమొహిద్దీన్ కాలనీకి చెందిన వెంకటసుబ్బారెడ్డి(71)(సొసైటీ బ్యాంకు రిటైర్డ్ మేనేజర్) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి వెంకటసుబ్బారెడ్డి భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి

**చాగలమర్రి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త**

మండలవ్యాప్తంగా ప్రముఖ సంఘసంస్కర్త మహాత్మాజ్యోతిరావు పూలే జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో ఎంపిపి వీరభద్రుడు, ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్‌లు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావ్ పూలే కు ఘన నివాళీలు

**నందికొట్కూరు,ఏప్రిల్ 11,ప్రభాతవార్త:** మహాత్మ జ్యోతిరావ్ పూలే 199వ జయంతి సంధర్భంగా రాజకీయ నాయకులు,ప్రజా సంఘాలు, ప్రజా ప్రతినిధులు నివాళీలు అర్పించారు. శుక్రవారం పట్టణంలోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం వక్తలు మట్లాడుతు భారతదేశానికి దిశా నిర్దేశ్యాన్ని చూపించిన వ్యక్త పూలే ఆయన సేవలు భారతదేశానికి మార్గదర్శకంగా నిలిచాయని, బడుగు బలహీన వర్గాలకు అంటరాని వారికి విద్యను చేరువ చేర్చి ఎన్నో అవమానాలు ఎదుర్కోని విద్యా దానం చేసిన మొదటి గురువులు మహాత్మ జ్యోతిరావు పూలే అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం, సిపిఐ(ఎంఎల్)లిబరేషన్ పార్టీ, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బిల్ సవరణ చట్టాన్ని రీవోక్ చేయాలి..

**:-సిపిఐ, మైనార్టీ సంఘాలు డిమాండ్..**

**కోసిగి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** ముస్లింలకు అడ్డంకిగా మారిన వక్ఫ్ సవరణ బిల్లును రీవోక్ చేయాలని, సవరణ చట్టం-2025ను ఉపసంహరించాలని కాంగ్రెస్ కమిటీ మైనార్టీ రాష్ట్రజనరల్ కార్యదర్శి జిలాని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు..శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయం ఆవరణంలో సిపిఐ మండల కార్యదర్శి గోపాల్‌అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసారు.. ఈ సందర్భంగా జిలాని, గోపాల్‌లు మాట్లాడుతూ కేంద్రం ఇటీవల తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ బిల్లు పట్లముస్లీం సమాజంలో అనేక ఆందోళనలు, అనుమానాలు ఉన్నాయన్నారు.. వాటిని నివృత్తి చేయకుండా ఏకపక్షంగా బిల్లును ఆమోదించి అమల్లోకితీసుకురావడం అత్యంత దారుణమన్నారు..వక్ఫ్ సవరణ బిల్లును తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసారు..పార్లమెంట్‌లో టీడీపీ,జనసేన వక్ఫ్ బిల్లుకు మద్దతు ఇచ్చి బయట మాత్రం చిల్లర రాజకీయాలు చేస్తున్నాయని దీన్ని పూర్తిగా ఖండిస్తున్నామన్నారు.. అవకాశవాదరాజకీయాలకు కేరాఫ్ చంద్రబాబు అని, దేశం మతపరంగా ముక్కలు కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు..ప్రధాన మంత్రినరేంద్రమోడీ వక్ఫ్ బిల్లును అర్ధాంతంగా చీకటి ఒప్పందాల మధ్య రాజ్యాంగానికి విరుద్ధంగా చేయడం జరిగిందన్నారు..వక్ఫ్ సవరణ బిల్లు రీవోక్ చేసే వరకు ఆంధ్రరాష్ట్రంలో అన్ని సంఘాల ద్వారా పోరాతునే ఉంటామని, ముస్లీంలు అంతా దేశంలో ఒకే తాటిపైకి వస్తారని, రానున్నఎన్నికల్లో మోడీని గద్దెదింపుతామని హెచ్చరించారు..ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి రాజు. ఎఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వీరేష్,డిహెచ్‌పిఎస్ నాయకులు ఓంకారస్వామి, కాంగ్రెస్ నాయకులు తాయన్న, బాబు, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు..

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

**ఆలూరు,ఏప్రిల్ 11,ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ ం జూనియర్ కళాశాలలో పదవ తరగతి రాసిన విద్యార్థులు ఇంటర్మీడియెట్‌లో మొదటి సంవత్సరంలో చేరేందుకు అడ్మిషన్లు ప్రారంభ మయ్యాయని ప్రిన్సిపల్ రమాదేవి తెలిపారు. ఇంటర్మీడియెట్ చదివే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటికే రెండవ సంవత్సరం తరగతులు ప్రారంభమయ్యాయని,పదో తరగతి పరీక్ష రాసిన విద్యార్థులు కూడా ఫలితాల కోసం ఎదురు చూడకుండా నేరుగా ఆలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వచ్చి తమకు నచ్చిన గ్రూపులో (జనరల్ (గ్రూప్స్-ఎం.పి.సి,బైపిసి,సీఈసీ,హెచ్ఈసీ) మరియు (ఒకేషనల్ (గ్రూప్స్-ఈటి, ఈఈటి,ఎటి,ఓఏ) వంటి గ్రూపులలో అడ్మిషన్లు పొందవచ్చునని ఆమె తెలిపారు. కొత్తగా ఇంటర్‌ప్రథమ తరగతిలో చేరిన వారికి త్వరలోనే క్లాసులు ప్రారంభిస్తామని ప్రిన్సిపల్ తెలిపారు.

## కార్యకర్తలే టిడిపికి పునాది

**తుగ్గలి,ఏప్రిల్ 11,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే పునాదులు అని టిడిపి నాయకులు దేవదాసుగౌడ్, రాందాసుగౌడ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నున్నసరాళ్ళ గ్రామంలో పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంకుమార్ ఆదేశాల మేరకు టిడిపి కార్యకర్తలకు సభ్యత్వం కార్డులు అందజేశారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు టిడిపి ప్రభుత్వం కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు పించన్ల పెంపుతో పాటు అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామాంజనేయులు, ప్రకాష్, మద్దిలేటి, రంగన్న, ఫీల్డ్ అసిస్టెంట్ మహేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూలే జయంతి వేడుకలు

**ఆలూరు,ఏప్రిల్ 11,ప్రభాతవార్త:** మండల పరిధిలోని తుంబలవీడు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సంధర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పింఆరు. ఈ సంధర్భంగా పలువరు వక్తలు బడుగు బలహీన వర్గాల వారికి విద్యను అంధించిన మొదటి గురువు పూలే అంటరాని తనం నిర్మూలన,అణగారిన వారి చైతన్యం తెచ్చేది విద్యనే అని నమ్మి బలహీన వర్గాలలో చైతన్యం తెచ్చిన మహానీయుడని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యయుడు విజయ్‌కుమార్, విద్యా కమిటీ చైర్మన్ శంకర్,ఉపాధ్యాయులు నాగరాజు,రమణారెడ్డి, సూర్యనారయణ,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## 14న చిన్నహోతూరులో ఉభయ రాష్ట్రాల భజన పోటీలు

**ఆస్పరి,ఏప్రిల్ 11,ప్రభాతవార్త:** మండల పరిధిలోని చిన్నహోతూరు గ్రామంలో వెలుగుతున్న శ్రీశివయోగి సిద్దరామేశ్వరస్వామి జాతర పురష్కారించుకొని ఈ నెల 14న ఉభయ రాష్ట్రాల భజన పోటీలు నిర్వహిస్తునట్లుగా బోయ పరుశురాముడు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతు 14న జాతర సంధర్భంగ శ్రీపార్వతీపరమేశ్వరుల కళ్యాణం జరుగుతుందని అలాగే గ్రామ పెద్దల ఆధ్వర్యంలో భజన పోటీలు నిర్వహించబడుతాయన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన జట్లకు మొదటి బహుమతిరూ.15వేలు, రెండవ బహుమతి రూ.12 వేలు, మూడవ బహుమతి రూ.10 వేలు, నాలుగవ బహుమతిరూ.8 వేలు, అయిదవ బహుమతి రూ.6 వేలు, ఆరవ బహుమతి రూ.4 వేలు, ఏడవ బహుమతి రూ.3 వేలు, ఎనిమిదవ బహుమతిరూ.2 వేలు, తొమ్మిదవ బహుమతి రూ.1000లు ఇవ్వబడుతుందని ఆయన తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే జట్లు రూ.500లు ఎంట్రీ ఫీజు చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని, వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లకు 9963119572, 7993864914 సంప్రదించాలని తెలిపారు.

## సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా వైద్యాధికారి

**నంద్యాల హాస్పటల్,ఏప్రిల్ 11,ప్రభాతవార్త:** స్తానిక ప్రభుత్వ సర్వజన వైద్యశాల మాతా శిశు సంరక్షణ సమావేశ మందిరంలో శశుక్రవారం జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పని చేస్తున్న సీనియర్ సహాయకులు,జూనియర్ సహాయకులకు మరియు మినిస్టిరియల్ సిబ్బందితో జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డా.ఆర్.వెంకటరమణ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు మినిస్టిరియల్ సిబ్బంది తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. వైద్య సిబ్బంది యొక్క నెలవారి జీతాల బిల్లులు, అలవెన్సుల బిల్లులు మరియు ఎఫ్ఆర్ఎస్ హాజరు మొదలగు వాటి గురించి నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ డా.భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్‌బోర్డు చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన

**పాములపాడు (రూరల్), ఏప్రిల్ 11, ప్రభాతవార్తః**


వక్ఫ్‌బోర్డు చట్ట సవరణకు వ్యతిరేకంగా పాములపాడు తహశీల్దార్ కార్యాలయం ఎదుట మైనార్టీలు మౌలాన అబ్దుల్ సభాన్, అరిఫ్ ఆద్వర్యంలో నిరసన తెలిపారు. ముందుగా పాములపాడు మసీదు సెంటర్ నుంచి ర్యాలీ నిర్వహించి తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈకార్యక్రమానికి ముస్లీం మైనార్టీలకు సిపిఎం నాయకులు సామన్న, సిపిఐ నాయకులు రమేష్, కాంగ్రెస్ నాయకులు షాజహాన్ మద్దతు తెలిపి వారు మాట్లాడుతూ మైనార్టీల హక్కులకు ముప్పుగా భావించే వక్ఫ్‌బోర్డు బిల్లు సవరణ చేయడం సరైందికాదన్నారు. ఈబిల్లు పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమన్నారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మైనార్టీలు, దళితులపై కక్షసాధింపు చేస్తుందన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మొదటిసారిగా వక్ఫ్‌బోర్డు చట్టాన్ని 1954లో వచ్చిందన్నారు. ఇందులో భాగంగా 1995లో వక్ఫ్‌చట్టాన్ని తొలిసారిగా సవరించిన అప్పటి ప్రభుత్వం మరిన్ని అధికారాలను కట్టబెట్టింది. ఆతరువాత 2013లో కాంగ్రెస్ ప్రభుత్వం మొదటిసారిగా సవరణలు చేసింది. ఆ చట్టంలో పేర్కొన్న నిబంధనలు వక్ఫ్‌బోర్డుకు విశేష అధికారాలు కల్పించారు. ఈబోర్డు నిర్ణయాలను ఏ కోర్టులో సవాల్ చేయలేనివిధంగా ఏవరి అస్తులనైనా స్వాధీనం చేసుకునేవిధంగా ప్రత్యేక అధికారాలు ఉంటాయని అలాంటి ప్రత్యేకమైన బిల్లుకు తూట్లు పొడిచి ముస్లీం అస్తులకురక్షణ లేకుండా పోతుందని మండిపడ్డారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని రద్దుచేసుకోవాలని తెలిపారు. అనంతరం తహశీల్దార్ సుభద్రమ్మకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు షేక్షావలి, అఫీజ్, అబ్దుల్, బషీర్, మహబూబ్ బాషా, రసూల్,ముర్తుజా వలి, మహమ్మద్ రఫీ, ఖాజామోహిద్దిన్ టైలర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి

**పాములపాడు (రూరల్), ఏప్రిల్ 11, ప్రభాతవార్తః** పాములపాడు మండల కేంద్రంలో ఘనంగా జ్యోతిరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కస్టమ్స్ అఫీసర్ వేల్పుల ఆనంద్, ప్రముఖ వైద్యులు నాగన్న, వివేకానంద విద్యా విహార్ కరస్పాండెంట్ ఆర్ఎస్ఆర్ గోపాల్, బీసీ సంఘం నాయకులు శంకర గౌడ్, మురళీమోహన్, సిపిఎం నాయకులు సామన్న, సిపిఐ నాయకులు రమేష్‌బాబు, మాలమహానాడు నాయకులు అంకన్న, అబ్రహం, పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందరభంగా వారు మాట్లాడుతూ మహాత్మజ్యోతిరావు పూలే జీవితాన్ని నేటి యువత స్పూర్తిగా తీసుకోవాలన్నారు. సమాజానికి ఆయ చేసిన సేవలను కొనియాడారు.

## హాస్పిటల్‌లోనే ప్రసవాలు జరిగేవిధంగా చూసుకోవాలి

**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 11, ప్రభాతవార్తః**



హాస్పిటల్‌లోనే ప్రసవాలు జరిగేవిధంగా చూసుకోవాలని హైరిస్క్ ప్రెగ్నెన్సీ ముందుగానే గుర్తించి సరైన సమయంలో వైద్యం తీసుకోవడం ద్వారా తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం ప్రభుత్వ సర్వజన వైద్యశాల గైనిక్ విభాగంలో నిర్వహించిన జాతీయ సురక్షిత మాతృత్వ దినోత్సవాన్ని పురష్కరించుకొని గర్భిణిలకు సరైన ఆరోగ్య సంరక్షణ, ప్రసవానంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం ఈకార క్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. తల్లిబిడ్డల ప్రసవానంతరం క్షేమంగా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గర్భవతిగా ఉన్నప్పుడు తీసుకోవాల్సిన పోషకాహారం మరియు ప్రమాదసూచికలు తెలుసుకోవడం, ప్రభుత్వం ఇచ్చే పథకాల గురించి అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈకార్యక్రమానికి ఆసుపత్రి సిఎస్ఆర్ఎంఒ డా.వెంకటేశ్వర్‌రావు, గైనిక్ విభాగ హెచ్ఓడి డా.శ్రీలక్ష్మి, గైనిక్ విభాగపు వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వేస్టేషన్ కాలనీ వీధిలో ర్యాంపు ఏర్పాటుచేయండి

**వెల్దుర్తి,ఏప్రిల్11,ప్రభాతవార్త**

వెల్దుర్తి పట్టణంలో ఉన్న రైల్వేస్టేషన్ కాలనీలోని ఓ వీధిలో కాలువపై ర్యాంపు లేక బండలు వేసుకొని కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నట్లు వాపోయారు.ర్యాంపు లేని కారణంగా చిన్నారులు,వృద్ధులు అటుగా వెళ్లాలంటే కింద పడుతున్నామన్నారు.గ్రామపంచాయతీ నిధులతో తమ వీధిలోని ప్రజల సౌకర్యంకై కాలువపై ఉన్న బండలు తొలగించి ర్యాంపును ఏర్పాటుచేయాలని ప్రజలు కోరుతున్నారు.

## అక్రమ మద్యం పట్టివేత కేసు నమోదు

**గోనెగండ్ల,ఏప్రిల్,11,ప్రభాతవార్త**

మండల పరిధిలోని అలువాల గ్రామంలో పిచ్చిగుంట్ల కృష్ణ సీ.బెళగల్ గోపాల్ లు అక్రమంగా కర్ణాటక మద్యం అమ్మకాలు జరుపుతుండటంతో వారిని అరెస్టు చేసినట్లు సీఐ విజయభాస్కర్ తెలిపారు.పోలీసులు అందించిన సమాచారం మేరకు అలువాల గ్రామానికి చెందిన పిచ్చిగుంట్ల కృష్ణ,సీ బెళగల్ గ్రామానికి చెందిన గోపాల్ ఇద్దరు కలసి గత కొంతకాలంగా అక్రమ మద్యం అమ్మకాలు జరిపేవారు.అయితే ఈ సమాచారం పోలీసులకు చేరడంతో శుక్రవారం అలువాల గ్రామంలో పిచ్చిగుంట్ల కృష్ణ ఇంట్లో పోలీసులు సోదా చేయగా అక్కడ వారి దగ్గర ఉన్న 39 కర్ణాటక మద్యం బాటిళ్లు,రెండు ఆంధ్రమద్యం బాటిళ్లు స్వాదీనం చేసుకొని అమ్మకాలు జరిపే కృష్ణ అక్రమ మద్యంను సరపరా చేస్తున్న బెళగల్ గోపాల్‌పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## సామూహిక వివాహాలకు రూ.10వేలు సాయం

**ఆలూరు రూరల్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** హోళగుంద క్షేత్రంలో ఎంఆర్‌పిఎస్, దళితసంఘాల ఆధ్వర్యంలో ఈనెల 14న నిర్వహిస్తున్న సామూహిక వివాహాలకు సహకారం అందిస్తామని ఎంఆర్‌పిఎస్ ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు ప్రదీప్‌కుమార్, తాలుకా అధ్యక్షులు బసవరాజ్‌లు అన్నారు. ఇందుకోసం ఆలూరు తాలుకా కమిటీ ఆధ్వర్యంలో రూ.10వేల నగదును విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో నవ్యాంధ్ర ఎంఆర్‌పిఎస్ తాలుకా అధ్యక్షులు రామాంజనేయులు, తాలుకా నాయకులు చిన్నబాబు, పత్తికొండ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# రాజగోపురం..రామలింగేశ్వరం..

- రామలింగేశ్వర దేవాలయంపై నూతన రాజగోపురం కలశ ప్రతిష్ఠాపన..
- తుంగభద్ర నదీతీరం రామలింగేశ్వర ఆలయంలో మహా కుంభాభిషేకం..
- నేడు తుంగభద్ర తీరంలో మహారథోత్సవం





**కందుకూరు(కోసిగి), ఏప్రిల్ 11, ప్రభాతవార్త**
కోసిగి మండలం తుంగభద్ర నదీ తీరంలోని పాత కందుకూరులో వెలసిన శ్రీరామలింగేశ్వరుడికి ప్రత్యేకత నెలకుంది.. అలనాడు శ్రీరాముడు ఇక్కడ విశ్రమించి ప్రతిష్టించిన శివలింగమే శ్రీరామలింగేశ్వరుడిగా ప్రఖ్యాతి చెందుతున్నాడు. ఇక్కడ ఆలయం నెలకొల్పడంతో పాటు నూతనంగా రాజగోపురం నునూతనంగా సిద్ధం చేయడంతో మహా కుంభాభిషేకం, కలశ ప్రతిష్టాపన ఉత్సవాలను జరిపించే కార్యక్రమాలో ్ల భాగంగా మహా రథోత్సవ ఉత్సవాలను జరిపించేందుకు ఆలయ కమిటీ సిద్ధం చేసారు. ఇందులో భాగంగానే నేడు శనివారం ఇక్కడ ఉత్సవాలతో పాటు నూతన నిర్మించిన రామ లింగేశ్వర దేవాలయ రాజగోపురం కలశ ప్రతిష్ట కుంభాభిషేకంకోసం అన్నిఏర్పాట్లు చేసారు..

**శ్రీరామలింగేశ్వర స్వామి గురించి గ్రామ ప్రజలు ఇలా చెప్పుకుంటున్నారు:**
త్రేతాయుగంలో అవతార పురుషుడైన శ్రీరాముడు లంకలో రావణాసురున్ని సంహరించిన అనంతరం సీతాదేవి, సోదరుడు లక్ష్మణుడితో పాటు హనుమంతునితో కలిసి అయోధ్యకు తిరుగు ప్రయాణం చేస్తూ వస్తుండగా తుంగభద్రానది తీరంలో పచ్చని చెట్లతో ప్రశాంతమైన వాతావరణంతో నిండిన కందుకూరు అనే ఈ స్థలంలో విశ్రాంతి తీసుకున్నాడు.. కాగా శివపూజా నిష్టగరిష్టుడైన శ్రీరాముడు శివపూజకు సమయం సమీపిస్తుండడంతో హనుమంతున్ని ఆఘమేఘాల మీద కాశీకి పంపి అక్కడి నుండి శివలింగాన్ని తెప్పిస్తాడు.. శ్రీరాముడే స్వయంగా తన స్వహస్తాలతో ఈ ప్రాంతంలో ప్రతిష్ఠాపన చేసి శివ పూజను నిర్వహించినట్లు ఈ ప్రాంతంలో లభించిన శిలా శాసనముల ద్వారా తెలిసినట్లు పూర్వీకులు, గ్రామ పెద్దలు తెలుపుతున్నారు.. అయితే కాల క్రమేణ ఈ శివలింగం తుంగభద్ర నదికి వస్తున్న వరదలు, ప్రకృతి ప్రకోపాలతో ఈ శివలింగం మట్టిలో కలిసి భూమి లోపలికికనిపించకుండా పోయింది..కాగా కలియుగంలో ఈ స్థలంలో ప్రజలు నివాసాలు ఏర్పాటు చేసుకోవడంతో కందుకూరు అనే గ్రామం వెలిసింది..అయితే ఈ గ్రామంలోని గ్రామపెద్ద అంటే ఇప్పటి శరణప్పగౌడ్ పాటిల్ పూర్వీకులు తమ ఇంటిలోని ఒక ఆవును పెంచుకుంటూ ఉండే వారు.. వారి ఇంటి ఆవరణంలో ఈ ఆవును కట్టివేసారు..అయితే ఈ ఆవు ఇంటి ఆవరణంలోని పేడ దిబ్బ మీదకు వెళ్లి ప్రతి రోజు తనంతట తానే పాలును దిబ్బలోకి వదిలేది..కానీ ఇంటో ్ల వారికి మాత్రం పాలు ఇచ్చేది కాదు..చివరికి ఈ ఆవు చేసే పనిని గమనించిన ఇంటి యజమాని ఈ ఊరి గ్రామ పెద్దలతో చెప్పి ఆవు చేస్తున్న దృశ్యాన్ని చూపించడంతో గ్రామపెద్దల, గ్రామస్తులు ఈ దృశ్యాన్ని చూసి ఎంతో ఆశ్చర్యం చెందారు..ఈ ప్రాంతంలో ఏదో మహత్తు ఉందని గ్రహించి ఆవు పాలు వదులుతున్న ప్రాంతంలో గ్రామస్తులు పలుగు పారతో తవ్వగా శ్రీ రామచంద్రుడు ప్రతిష్టాపన చేసి గొప్ప శివలింగం కనిపించింది.. దీంతో ఈ శివలింగాన్ని ఎంతో భక్తితో బయటకు తీసి అదే ప్రాంతంలో ఒక చిన్నపాటి ఆలయాన్ని నిర్మించారు.. ఈ శివలింగాన్ని శ్రీ రామచంద్రుడు ప్రతిష్టించాడని దీనిని శ్రీరామలింగేశ్వర స్వామి అనే పేరుతో భక్తులు పూజలు చేస్తు వస్తున్నారు.. వారి భక్తికి మెచ్చి శ్రీరామలింగేశ్వరుడు వారి కోర్కెలను నెరవేరుస్తూ మహిమాన్విత దేవుడుగా ప్రసిద్ధికెక్కాడు,, ఈ నేపథ్యంలో ఈ ఆలయ అభివృద్ధికి ఒక కమిటీని ఏర్పాటు చేసి వారి ద్వారానే ఇక్కడ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు.. కాగా ఈ గుడికి సంబందించి రెండు ఏళ్ల క్రితం నూతనంగా రథంను కూడా సిద్ధం చేసారు..ఇప్పుడుఈ ఆలయానికి సంబందించి రాజగోపురంను ఎంతో భక్తితో నిర్మించి దానికి కలశ ప్రతిష్ట చేసి మహా కుంభాభిషేకం నిర్వహించేందుకు ఆలయ కమిటీనిర్ణయించింది.. అలాగే శనివారం సాయంత్రం అత్యంత భక్తితో శ్రీరామలింగేశ్వర మహారథోత్సవంను కూడా నిర్వహించేందుకు సిద్ధం చేసారు.. ఇక ఈ రామలింగేశ్వర దేవాలయం సమీపంలో ఉన్న తుంగభద్ర నదిలోనే ప్రతి శ్రావణ మాసంలో జలాభిషేకం చేసేందుకు శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామి ఇక్కడికి వస్తుండడంతో ఈ ప్రాంతానికి ఎంతో మహత్తు ఏర్పడినట్లు ఆలయ పెద్దలు తెలియజేస్తున్నా న్రారు..ముఖ్యంగా ఆ మహా కార్యాలను వీర తపస్వీవీరభద్ర శివాచార్య మహాస్వామి, అభినవ మహంత మహాస్వామి, శివమూర్తి శివాచార్య మహా స్వామిలతో పాటు కార్యక్రమ నిరూపణ శ్రీ బసవరాజు శాస్త్రిలు ద్వారా నిర్వహించబడునని ఆలయ కమిటి కార్యదర్శి బెట్టన్నగౌడ్ తెలిపారు.. అంతేకాక ముఖ్య అతిథులుగా మంత్రాయం ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి, సీతారామిరెడ్డి , ప్రదీప్‌రెడ్డి, సిరిగుప్ప రాజశేఖర్ చార్య, టీడీపీ జిలా ్ల అధ్యక్షులు తిక్కారెడ్డి, మంత్రాలయం ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి,
రాయచూరు ఎంఎల్ఏ శివరాజ్ పాటిల్, రాయచూరు గ్రామీణ ఎంఎల్ఏ బసన్నగౌడ్ దద్దల, అఖిల భారత రశైవ మహాసభ ఉపాధ్యక్షులు మీర్జాపూర్ చంద్రశేఖరప్పగౌడ్‌లు హాజరవుతున్నట్లు తెలిపారు..

## పగిడ్యాల ప్రత్యేక పాఠశాలలో 6యేళ్లుగా హెచ్ఎం విద్యార్థులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ

**- పాఠశాల ప్రధానోపాధ్యాయులు తలారి ప్రసాద్‌ను అభినందించిన మండల విద్యాధికారి- 2**

**పగిడ్యాల, ఏప్రిల్ 11,ప్రభాతవార్త**
మండల కేంద్రమైన పగిడ్యాలలోని ప్రత్యేక ప్రాథమిక పాఠశాలలో గత ఆరు సంవత్సరాలుగా పాఠశాల ప్రధానోపోధ్యాయులు తలారి ప్రసాద్ వేసవిని దృష్టిలో ఉంచుకుని మార్చి, ఏప్రిల్ నెలలో ఉచితంగా విద్యార్థులకు మజ్జిగ సరఫరా చేస్తూవస్తున్నారు. శుక్రవారం మండల విద్యాశాఖాధికారి -2, యర్రం మురళీమోహన్‌రెడ్డి పాఠశాలను పరిశీలించారు. గత ఆరు సంవత్సరాలుగా 60మంది విద్యార్థులకు ఉచితంగా మజ్జిగ సరఫాచేస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు తలారి ప్రసాద్‌ను అభినందించారు. ప్రత్యేక పాఠశాలలో చదువుతున్నఎక్కువశాతం పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని మధ్యాహ్నం భోజన నిర్వాహకులతో సొంత డబ్బులతో పాలు తెప్పించి పెరుగు, మజ్జిగ తయారు చేయించి ఉచితంగా విద్యార్థులకు మజ్జిగ సరఫరాచేసు ్తన్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు తలారి ప్రసాద్‌కు విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జెబిఉల్లా , సోమేశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## 15న లక్ష్మాపురంలో జిల్లాస్థాయి టెన్నీస్‌బాల్ క్రికెట్‌పోటీలు

**పగిడ్యాల, ఏప్రిల్ 11,ప్రభాతవార్త**
పగిడ్యాల మండలం లక్ష్మాపురంలో సిఎస్ఐ సంఘం ఆధ్వర్యంలోడాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఈనెల 15వతేదీన ఉమ్మడి కర్నూలు జిల్లా స్థాయిలో టెన్నీస్ బాల్ క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిరా ్వహకులు సిఎస్ఐ సంఘ పెద్దలు, యూత్ సభ్యులు తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ విజేతలైన జట్టుకు మొదటి బహుమతి రూ. 15,000లు, రెండవ బహుమతి రూ. 10,000లు, మూడవ బహుమతి రూ. 5,000లు, నాల్గవ బహుమతి రూ. 3,000లు దాతల చేతులమీదుగా నగదు బహుమతులు అందజేయడం జరుగుతుందనీ తెలిపారు. ఆశక్తిగల క్రికెట్ జట్లు15వతేదీ ముందుగా రూ. 500లు ప్రవేశరుసుము చెల్లించి జట్లపేర్లను నమోదు చేసుకోవాల న్నారు. 8247001347, 8790082605, 6304560016, 6305094018 సెల్ నెంబర్లను సంప్రదించాలనీ నిర్వాహకులు కోరారు.

## వైభవంగా హాజిమలంగ్ బాబా ఉరుసు ఉత్సవాలు

**పెద్దకడుబూరు,ఏప్రిల్ 11,ప్రభాతవార్త**
మండల కేంద్రమైన పెద్దకడుబూరు గ్రామ శివారులో పెద్దకాలువ దగ్గర వెలసిన శ్రీ హాజిమలంగ్ బాబా ఫరీద్ ఉరుసు ఉత్సవాలు శుక్రవారం వైభవంగా జరిగాయి. బాబాను దర్శించుకునేందుకు చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. వేడుకల సందర్భంగా దర్గా ధర్మకర్తలు కోసిగి బాబు,రాముడు,నరసింహులు ఆధ్వర్యంలో దర్గాను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. ఉరుసు ఉత్సవాలు గత రెండ్రోజులుగా నిర్వహించారు. చివరిరోజు బాబాకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. తరలివచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఉరుసు వేడుకల సందర్భంగా కబడ్డీ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా పూలే జయంతి వేడుకలు

**పెద్దకడుబూరు,ఏప్రిల్ 11,ప్రభాతవార్త**
మండల కేంద్రమైన పెద్దకడుబూరులో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సచివాలయం-2, సొసైటీ ఆవరణలో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు యువరాజు, సతీష్, టిడిపి నాయకులు విజయ్‌కుమార్ తదితరులు మాట్లాడుతూ దేశంలో విద్యకు ప్రాధాన్యత ఇచ్చిన మొట్టమొదటి వ్యక్తి జ్యోతిరావు పూలే అని ఆయన వలనే దేశంలో బహుజనులకు విద్య అందిందన్నారు. పూలే మొదటగా తన భార్య సావిత్రిబాయ్ పూలేకు చదువు చెప్పి దేశంలో స్త్రీ సమాజానికి చదువు,జ్ఞానాన్ని అందించినటువంటి గొప్ప వ్యక్తి జ్యోతిరావు పూలే అని వారు కొనియాడారు. విద్య మరియు సమానత్వాన్ని ప్రోత్సహించడంపై దృష్టి సారించి అనేక సేవలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి,వైసిపి కార్యకర్తలు,ఎమ్మార్పీఎస్,బిసి సంఘం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీనవర్గాల ఆశా జ్యోతిరావు పూలే

**కర్నూలు విద్య, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** బడుగు బలహీనవర్గాల ఆశా జ్యోతి పేదల పెన్నిధి శ్రీబాపు జ్యోతిరావు పూలే అని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు టిసి మద్దిలేటి అన్నారు. శుక్రవారం ఆయన జయంతిని పురస్కరించుకొని విశ్వహిందూ పరిషత్ సామాజిక సమరసత ఆధ్వర్యంలో మహాత్మ శ్రీజ్యోతిరావు పూలేకు నివాళ్లు అర్పించడం జరిగింది. ఈసందర ్భంగా టిసి మద్దిలేటి మాట్లాడుతూ బీసీ కోసం జ్యోతిరావు పూలే చేసిన కృషి మనందరికి స్ఫూర్తిదాయకం అన్నారు. నేటి హిందూ యువత ఆయన బాటలో ముందుకెళ్లాలన్నారు. విహెచ్‌పి ఉపాధ్యక్షులు లక్కిరెడ్డి అమర సింహారెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత ్సరం లాగే పూలే జయంతిని అంగరంగవైభవంగా నిర్వహించామన్నారు. పూలే ఆశయాలైన స్త్రీలను విద్యావంతులను చేయడం అందరికి సమానంగా విద్యను అందించాలన్న వారి ఆశయాలకు హిందూ సమాజం కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ ప్రాత విశేష సంపర్క ప్రముఖ్ తూము కుంట ప్రతాపరెడ్డి, మాళిగి భాను ప్రకాష్, కార్యదర్శి ఈపూరి నాగరాజు, ఉపాధ్యక్షులు గోవిందరాజు, జంపాల నవీన్, నీలి నరసింహా, బజరం గ్‌దళ్ కార్యకర్తలు, ఏపీఎస్పీ డిఎస్పీ మహబూబ్ బాషా, విశ్వహిందూ బంధువులందరు పాల్గొన్నారు.

## మహాత్మాజ్యోతిరావు పూలే చిరస్మరణీయుడు

**పగిడ్యాల, ఏప్రిల్ 11,ప్రభాతవార్త :** మహాత్మాజ్యోతిరావు పూలే చిరస్మరణీయుడనీ జెడ్పీటిసి పుల్యాల దివ్య, మండల విస్తరణాధికారి బిఎల్.నాగేంద్రయ్య అన్నారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం మహాత్మాజ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళ్ళుఅర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు సమాజంలోని బలహీనవర్గాల అభివృద్ధి కోసం జీవితాంతం కృషిచేసిన మహనీయుడు,భవిషత్తు తరాలకు స్ఫూర్తి ప్రదాత మహాత్మా జ్యోతిరావు పూలే అనీ అయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి కార్యాలయం సూపరింటెండెంట్ నాగేంద్రకుమార్, పగిడ్యాల పంచాయతీ కార్యదర్శి ఉపేంద్రారెడ్డి, పగిడ్యాల సచివాలయం -1 సిబ్బంది, మండల కార్యాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

**జెడ్పీటిసి స్వగృహంలో మహాత్మాజ్యోతిరావు పూలే జయంతి వేడుకలు : మండల కేంద్రమైన పగిడ్యాలలోని మాజీ జెడ్పీటిసి వైఎస్ఆర్‌సిపి మండల అధ్యక్షుడు**
స్వగృహంలో బిజి సంఘం అధ్వర్యంలో శుక్రవారం మహాత్మాజ్యోతిరావు పూలే 199 జయంతి వేడుకలు నిర్వహించారు. మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి జడ్పీటిసి పుల్యాల దివ్య, మాజీ జెడ్పీటిసి, వైఎస్ఆర్‌సీపి మండల అధ్యక్షుడు పుల్యాల నాగిరెడ్డి, సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న పూలమాలలు వేసి నివాళు ్ళఅర్పించారు. ఆయన సమాజానికి చేసిన సేవలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ ఉపాధ్యక్షుడు శేషన్న, బిసి నాయకులు సురేష్ నాయుడు, తెలుగు స్వామన్న, చాకలి సుషేణుడు తదితరులు పాల్గొన్నారు.

**మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో :** స్థానిక మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో శుక్రవారం మహాత్మాజ్యోతిరావు పూలే 199వ జయంతిని పురష్కరించుకుని ఆయన చిత్రపటానికి విద్యాశాఖాధికారి -2, యర్రం మురళీమోహన్‌రెడ్డి పూలమాలలువేసి నివాళ్ళుఅర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పిలు నాగమధునాయుడు, శ్రీనివాసులు , మల్లికార్జున, ఎంఐఎస్ రామకృష్ణ, మెసెంజర్ చిన్న ఎర్రన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**- ఎన్ఎంయూ ఆధ్వర్యంలో డిపో ముందు ధర్నా**

**ఆదోనిలీగల్, ఏప్రిల్11, ప్రభాతవార్త;** రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీలో పెండింగ్‌లో ఉన్న కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎన్ఎంయూ (నేషనల్ మజ్దూర్ యూనియన్) ఆదోని డిపో అధ్యక్షులు ఎస్.ఆరోగ్యప్ప, డిలిగేట్ పి.ఖాజామొద్దీన్‌లు అన్నారు. శుక్రవారం ఆర్టీసీ డిపో ముందు ధర్నా నిర్వహించారు. రాష్ట్రవ్యాప్త పిలుపు మేరకు ఆర్టీసీలో 1/19 సర్క్యులర్‌ను వెంటనే అమలు చేసి నాలుగు సంవత్సరాలు ఏ కేటగిరిలోనూ ప్రమోషన్‌లు ఇవ్వ లేదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆర్టీసీ సమస్యలను పరిష్కరించాలని డిమార్‌చేశ్వారు. లేనిపక్షంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తాము ధర్నా కార్యక్రమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో గ్యారేజ్ సెక్రటరీ షరీఫ్, రిటైర్డ్ ఉద్యోగులు లక్ష్మన్న, దాదా తదితరులు పాల్గొన్నారు.

## లోక్‌అదాలత్ ద్వారా కక్షిదారుల కేసుల పరిష్కారానికి కృషి చేయండి

**- పోలీసుల అధికారులకు సూచించిన జడ్జి పి.జె.సుధ**

**ఆదోనిలీగల్, ఏప్రిల్11, ప్రభాతవార్త;** లోక్‌అదాలత్ ద్వారా కేసుల పరిష్కారానికి పోలీసు అధికారులు కృషి చేయాలని ఆదోని రెండో అదనపు జిల్లా జడ్జి పి.జె.సుధ, సీనియర్ సివిల్ జడ్జి యజ్ఞ నారాయణ అన్నారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక కోర్టు ప్రాంగణంలో పోలీసుల అధికారులతో జడ్జి పి.జె.సుధ సమావేశమై మాట్లాడారు. మే 10వ తేదీన స్థానిక కోర్టులో జాతీయ మెగా లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పెండింగ్‌లో ఉన్న క్రిమినల్ కేసుల పరిష్కారానికి పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు. రాజీ కాదగిన కక్షిదారులకు కౌన్సెలింగ్ నిర్వహించి లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరించుకునేలా చూడాలన్నారు. లోక్ అదాలత్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో ఆయా పోలీస్‌స్టేషన్ అధికారులు, పోలీసులు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేలను కలిసిన వైసిపి నేత తుగ్గలి శ్రీనివాసరెడ్డి

**తుగ్గలి,ఏప్రిల్ 11,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన తుగ్గలికి చెందిన మాజీ ఎమ్మెల్యే తనయుడు వై.ఎస్.ఆర్.సి.పి. రైతు విభాగపు రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి శ్రీనివాసరెడ్డి శుక్రవారం వైసిపి జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఎస్వీమోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మను మర్యాద పూర్వకంగా కలిసి శాలువా పూలతో సత్కరించారు. ఇటీవలే ఆయన రైతు విభాగపు రాష్ట్ర కార్యదర్శిగా నియమితులయ్యారు. శ్రీనువాసరెడ్డి మాట్లాడుతు తనకు పదవి ఇచ్చిన మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి పదవి రావడానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యేలకు ధన్యవాదాలు తెలిపారు. పత్తికొండ నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. తన వంతు సాయశక్తుల కృషి చేసి 2029 ఎన్నికలలో వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డిని సి.యం.గా చేయడమే లక్ష్యంగ పార్టీ అభివృద్ది కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో-ఆప్సన్ సభ్యులు చాంద్‌బాష, వైసిపి నాయకులు పెండేకల్ భాస్కర్‌రెడ్డి, టి.ఎం.డి.హుసేని, రామచంద్రారెడిఇ్డ, రాతన మోహన్‌రెడ్డి, ఉప్పర్లపల్లి సురేంద్రనాథ్‌రెడ్డి, జొన్నగిరి రఘు తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా శాంతియుత నిరసన.

**ఆదోని ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** రాజ్యాంగ బద్ధంగా రాజ్యాంగానికి లోబడి వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా శాంతియుత నిరసన రాయలసీమ ముస్లిం యునైటెడ్ ఫ్రంట్ ఆధ్వర్యంలో దుల్హాపైల్వాన్ మసీదులో శుక్రవారం నమాజ్ అనంతరం చేపట్టారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు చేపట్టినట్లు మసీద్ ముతవల్లి జిక్రియా తెలిపారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం నల్ల చట్టాలను తీసుకొస్తున్నదని దీనిని ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలన్నారు ముఖ్యంగా దేశంలోని ముస్లింలను అణిచివేయడానికి వారి ఆస్తులను స్వాధీనం చేసుకోవడానికి వక్ఫ్ చట్టాన్ని మార్చి తమకు అనుకూలంగా చేసుకుని అన్యాయం చేస్తున్నారు. ముఖ్యంగా ఎన్నికల సమయంలో ముస్లింలకు అండగా ఉంటానని మాట ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట నిలబట్టుకోలేక ద్రోహం చేశారన్నారు .ఇప్పటికైనా రాష్ట్రంలో కేంద్రం తెచ్చిన వక్ఫ్ చట్టాన్ని అమలు చేయరాదని డిమాండ్ చేశారు. అలాగే తెలుగుదేశం పార్టీలో ఉన్న ముస్లిం మైనారిటీ నాయకులు భేషరతుగా ఆ పార్టీకి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు అలాగే వైకాపాప టిడిపి నాయకులు బయటకు వచ్చి ఆందోళన చేపట్టాలని కోరారు. స్థానికంగా ఉన్న టిడిపి నాయకులు ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని కోరారు.

## గర్ల్స్ కళాశాల ఓపెన్ ఇంటర్ విద్యార్థులు డబ్బులు ఇస్తేనే పాస్ చేయడమా

**పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు అఖండ,**

**ఆదోని ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** స్థానిక ఆదోనీలో గర్ల్స్ కళాశాల నందు ఓపెన్ ఇంటర్ విద్యార్థులకు ప్రాక్టికల్స్ ఎగ్జామ్ జరుగుతుండగా కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థులు దగ్గర నుండి 100 రూపాయలు ఇస్తేనే ప్రాక్టికల్స్ పాస్ చేపిస్తాం లేకపోతే లేదు అనే విధంగా విద్యార్థుల దగ్గర నుండి వేల రూపాయలు వసూలు చేస్తున్నారు.విద్యార్థులు డబ్బులు తేలేదని చెప్పినా కూడా వినిపించుకోకుండా కచ్చితంగా డబ్బులు ఇస్తేనే ఎగ్జామ్స్ రాపిస్తాం ఒకవేళ లేకపోతే మీ పేరెంట్స్ ద్వారా ఫోన్పే (ఆన్లైన్ పేమెంట్)ద్వారా చేయమని చెప్పడం చాలా బాధాకరమైన విషయం.ఈ విషయంపై పి డి ఎస్ యు, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాలు కళాశాల దగ్గరకు వెళ్లి ప్రశ్నించగా విద్యార్థులు దగ్గర నుండి వసూలు చేసిన డబ్బులు కళాశాల మెయింటెన్స్, వర్కర్స్ కోసం మధ్యాహ్నం భోజనాల కోసం వసూలు చేశామని చెప్పడం సమంజసం కాదని విద్యార్థి సంఘం నాయకులు మండిపడ్డారు.తక్షణమే ఈ సంఘటనపై స్థానిక విద్యాధికారులు చర్యలు తీసుకొని విద్యార్థులు అమోంట్ను తిరిగి విద్యార్థులకు చేరే విధంగా కృషి చేయాలని పి డి ఎస్ యు, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాలుగా కోరుతున్నాం. విద్యార్థులు అమోంట్ తిరిగి ఇవ్వలేని సందర్భంలో ఆందోళన ధర్నా కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరిస్తున్నాం. ఈ సమావేశంలో పి డి ఎస్ యు జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున డివిజన్ నాయకులు రసూల్, ఏఐఎస్ఎఫ్ నాయకులు వినయ్ పాల్గొన్నారు.

## శ్రీ కలబురగి శరణు బసవేశ్వర పురాణ ప్రవచన కార్యక్రమం ప్రారంభం

**హోళగుంద ఏప్రిల్11,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన హోళగుంద లోని కొండ గుహలో వెలసిన శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఏప్రిల్ 30న బసవ జయంతిని పురస్కరించుకుని గురువారం శ్రీ కలబురగి శరణు బసవేశ్వర స్వామి పురాణ ప్రవచన కార్యక్రమం వంశపారంపర్య ఆలయ ధర్మ రాజపంపన్న గౌడ,శివశంకర్ గౌడ ఆధ్వర్యంలో ప్రారంభమైంది.ముందుగ శ్రీధరగడే కొట్టూరు మహా స్వాములు జ్యోతి ప్రజ్వలన చేసి పురాణ ప్రవచన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రోజు సాయంత్రం 6:30 గంటలకు పురాణం ప్రవచన కార్యక్రమం ప్రారంభం అవుతుందని అన్నారు.ముఖ్యంగా పురాణ ప్రవచన కార్యక్రమానికి ఇతర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.కావున సకల భక్తులు ప్రతి రోజు పురాణ ప్రవచన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## నాటుసారా స్థావరాలపై దాడులు



**ఆత్మకూరు,ఏఫ్రిల్11,ప్రభాతవార్త:** నాటుసారా స్థావరాలపై దాడులు నిర్వహించడం జరిగిందని డిటిఎఫ్ సిఐ లక్ష్మదాసు, డిటిఎఫ్ ఎస్ఐ రమేష్, ఆత్మకూరు ఎస్ఐ జగదీష్‌లు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సిద్దాపురం గ్రామ సమీపంలో ప్రోహిబిషన్, ఎక్సైజ్ సూపరింటెండెంటు రవికుమార్ , అసిస్టేంట్ ప్రోహిబిషన్ ఎక్సై ్సజ్ సూపరింటెండెంటు ఆదేశాల మేరకు నాటుసారా స్థావరాలపై దాడులు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిద్దాపురం పడమర దిశన 2కిలో మీటరుల అటవీ ప్రాంతం నందు నాటుసారాకి సిద్ధం చేసిన 1600ల లీటర్ల బెల్లం ఊట ధ్వంశం చేసి దేరంగుల మల్లికార్జున, పీట్ల రవికుమార్, వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. 9440902585, 9177299067, 8328307774లకు సమాచారం ఇవ్వాలన్నారు.

## జ్యోతిరావుపూలే గొప్ప సంఘ సంస్కర్త

**ఆత్మకూరు,ఏఫ్రిల్11,ప్రభాతవార్త:**
జ్యోతిరావు పూలే గొప్ప సంఘ సంస్కర్త అని అఖిల భారత మాల సంఘాల జేఏసి నాయకులు డాక్టర్ రాజు, శీలం శేషు, ఎలిషా, యేసుపులు అన్నారు. శుక్రవారం పట్టణంలోని మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాంఘిక దురాచారాలు, అంటరానితనం కుల నిర్మూలనకు కృషి చేశారన్నారు. బాల్య వివాహాలు సతీసహాగమనం వంటి దురాచారాలు రూపుమాపి వితంతు వివాహాలను ప్రోత్సహించి స్త్రీల విద్యను అభ్యసించడానికి కళాశాలు, పాఠశాలలు కట్టించారన్నారు. ఈ కార్యక్రమంలో యేసన్న, దర్గయ్య, సుధాకర్, బీరయ్య, అనిల్, రాఘవేంద్ర, ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపితోనే బీసీల అభివృద్ధి సాధ్యం

**వెలుగోడు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని బీసీల అభివృద్ధి, సంక్షేమం తెలుగుదేశం పార్టీకే సాధ్యమని మాజీ సర్పంచ్ అబ్దుల్‌కలాం అన్నారు. మహాత్మజ్యోతిరావు పూలే 198 జయంతిని పురస్కరించుకొని వెలుగోడు పట్టణం మహాత్మజ్యోతిరావు పూలే విగ్రహానికి శుక్రవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. జాతీయ బీసీ సంక్షేమ అధ్వర్యంలో జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ సర్పంచ్ అబ్దుల్ కలాం, జాతీయ బీసీ సంక్షేమం సంఘం రాష్ట్ర కార్యదర్శి రఘురాముడు యాదవ్ మాట్లాడుతూ అణగారిన ప్రజల అభ్యున్నతికి బాలికల విద్యాభివృద్ధికి సమాజంలో ఉన్న రుగ్మత్తలను పొగొట్టడానికి విశేష కృషిచేసిన మహాత్మజ్యోతిరావు దంపతులకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించాలని డిమాండ్ చేశారు. పూలే జయంతిని ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించాలని సావిత్రిబాయి పూలే జయంతిని రోజును మహిళా దినోత ్సవంగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మాజీ సర్పంచ్ కలాం మాట్లాడుతు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం బీసీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి నామినెటెడ్, ఎమ్మెల్సీ,ఎమ్మెల్యేలు, మంత్రులుగా పదవులు ఇచ్చిన ఘనత టిడిపికే సాధ్యమన్నారు. వెలుగోడు మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ వెల్పుల జయపాల్ నాయకులతో కలిసి జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో టిడిపి, బీసీ నాయకులు అంకన్న, నారాయణ, రాఘవేంద్ర, ఇంతియాజ్, రాము, మధుబాబు, రంగయ్య, రవికుమార్, శేఖర్‌లు పాల్గొన్నారు.

## సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసుకు సెలవు లేదు

**ప్యాపిలి ఏప్రిల్ 11ప్రభాతవార్త:** సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసుకు రెండవ శనివారం సెలవు లేదని ప్యాపిలి సబ్ రిజిస్టర్ జయవాణి తెలిపారు. స్థానిక కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ శనివారం కార్యాలయం యధావిధిగా పని చేస్తుందని, రిజిస్ట్రేషన్ జరుగుతాయని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించి కార్యాలయానికి వచ్చి రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని కోరారు..

## ఘనంగా మహాత్మ జ్యోతిరావ్ పూలే 199వ జయంతి వేడుకలు

**కోవెలకుంట్ల, ఏప్రిల్ 11,ప్రభాతవార్త :** కోవెలకుంట్ల మండల విద్యాశాఖా కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావ్ పూలే వేడుకుల ఘనంగా నిర్వహించారు ఇందులో బాగంగాపూలే చిత్రపటానికి డోన్ డిప్యుటి డిఈఓ వెంకటరామిరెడ్డి పూలమాల వేసి అయన చేసిన సేవలను కొనియాడారు. తన బార్య అయినటువంటి చదవురాని సావిత్రిబాయ్‌పూలేని బారతదేశపు మెట్టమొదటి ఉపాద్యాయురాలుగా తీర్చిదిద్దిన గొప్ప వ్యక్తి అని తెలిపారు. కార్యక్రమంలో అర శ్రీపతి, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఓలంపియర్డ్ ఫలితాల్లో శ్రీచైతన్య స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**కర్నూలు మున్సిపల్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** కల్లూరు మండల అర బ్బన్ శ్రీనగర్ కాలనీలో ఉన్న శ్రీచైతన్య పాఠశాల-4 నందు ఒలంపియర్డ్ ఫలితాలు వెలువడ్డాయి. ప్రిన్సిపాల్ సుహాసిని ఆధ్వర ్యంలో శుక్రవారం జరిగిన అభినందన సభలో ఈఫలితాల్లో మెరుగైన ప్రదర్శనను చూపిన విద్యార్థిని విద్యార్థులకు బంగారు పతకాలు, మరియు మెరిట్ సర్టిఫికెట్లు అందజేశారు. మెరుగైన ప్రదర్శనను చూపిన విద్యార్థిని విద్యార్థులను ఏజీఎం సురేష్, ఆర్ఐ రామాంజనేయులు అభినందించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుహాసిని, డీన్ ఉశేన్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు కూడా రిజిష్టారు కార్యాలయం పని చేస్తుంది

**కోవెలకుంట్ల, ఏప్రిల్ 11,ప్రభాతవార్త :** సహజంగా ప్రతి రెండవ శనివారము అన్ని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం కార్యాలయాలకు సెలవు ఉంటుంది. అయితే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సబ్ రిజిష్టారు కార్యాలయాలు ఈ శనివారము కూడా పని చేస్తున్నాయని సబ్ రిజిష్టారు శివకుమారు చెప్పారు ఇటీవల ఉగాది,రంజాన్ పండుగ రోజుల్లో కూడా ప్రభుత్వం అదేశాల మేరకు శనివారము,అదివారల్లో పని చేశామని చెప్పారు. అలాగే ఈ శనివారము కూడా ప్రభుత్వం అదేశాల మేరకు పని చేస్తున్నామని కావున రిజిష్టరు చేయించుకోవాల్సిన వారు దీనిని గమనించాలని అయనకోరారు.

## పాండురంగ స్వామి బ్రహ్మోత్సవాలకు సహకరించండి

**కోవెలకుంట్ల, ఏప్రిల్ 11,ప్రభాతవార్త**



కోవెలకుంట్ల పట్టణంలోని వెలసిన పాండురంగ స్వామి బ్రహ్మోత్సవాలకు సహకరించాలని పాండురంగ దేవాలయ నూతన దర్మకర్త గుద్దేటి చిన్నవెంకటసుబ్బారెడ్డి కమిటి సభ్యులు మాజీ సింగ్‌ల విండో అద్యక్షులు గువ్వల సుబ్బారెడ్డి కోరారు. కోవెలకుంట్ల పట్టణ ప్రజల అరార్థ్య దైవమైన పాండురంగ స్వామి దేవాలయానికి నూతన దర్మకర్తగా గుద్దేటిచిన్నవెంకటసుబా ్బరెడ్డి (గుండయ్య) ఉపాద్యక్షులు కరిమద్దెల లక్ష్మినాగేంద్రబాబు మిగతా సభ్యులు శుక్రవారము ఉదయం మాజీ యంపిపి బివిప్రసాదరెడ్డి, మాజీ సింగిల్‌విండో అద్యక్షులు గువ్వల సుబ్బారెడ్డి కలిసి పూలమాల వేశారు అనంతరము బ్రహ్మోత్సవాలకు సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో పెనుగొండ రాజశేఖరు, వాసగిరి నాగేంద్రకొమ్మురాజు, సింగారెడ్డిరామ్మోహన్‌రెడ్డి గుద్దేటిచెన్నకేశవరెడ్డి,కరిమద్దెల మురళీఓబులపు వెంకటసుదర్శణరెడ్డి వాసగిరి అమరనాద్‌బోచరంగడు, నాసారిమంజు, రనసింహమూర్తిలు పాల్గొన్నారు.


## మండల పరిషత్ కార్యాలయంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**కల్లూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** కల్లూరు మండల పరిషత్ కార్యాలయంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర ్భంగా ఆయన విగ్రహానికి ఎంపీడిఓ నాగ శేషాచలరెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే గొప్ప సంఘసంస్కర్త, ఆలోచణపరుడు, కుల వ్యతిరేక, విద్యా వెనకబడిన వర్గాల అభ్యున్నతికి అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనకు కృషిచేశారని సామాజిక సమానత్వం, మహిళల సాధికారత మరియు విద్యను పెంపొందించుకోవడానికి ఎంతో కృషిచేసిన మహానీయుడు అన్నారు. ఈకార్యక్రమంలో ఈఓఆర్డి నగేష్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా ప్రారంభమైన శ్రీ కరివీరభద్రస్వామి ఉత్సవాలు

**-శ్రీవారి కళ్యాణోత ్సవంతో పూజలు ప్రారంభం -అశేష భక్తులమధ్య నేడు మహోరథోత ్సవం**

**మంత్రాలయం,ఏప్రిల్ 11,ప్రభాతవార్త:**



మండల పరిధిలోని కల్లుదేవకుంట గ్రామంలో వెలసిన శ్రీ కరివీరభద్రస్వామి ఉత ్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. వంశపారంపర్య ఆలయ ధర్యకర్తలైన రాఘవరెడ్డి, రఘునాథ్‌రెడ్డి, రవీంద్రా రెడ్డి, విఖ్యాత్‌రెడ్డిఅ ఆధ్వర్యంలో ఈ ఉత ్సవాలు నిర్వహి స్తారు. ప్రతియేటా హంపయ్య పౌర్ణమి సందర్భంగా ఈ ఉత ్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.అందులో భాగంగానే రెండురోజుల పాటు ఈ ఉత ్సవాలు ఘనంగా నిర్వహిస్తారు.శ్రీవారి కళ్యాణోత ్సవంతో ఈ ఉత ్సవాలకు అంకురార్పణ చేశారు.ఉదయంనుండే స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం శ్రీవారి కళ్యాణోత ్సవం చేశారు.ఈ ఉత్సవాలలో రెండవరోజు అనగా నేడు అశేష భక్తులమధ్య మహో రథోత ్సవం నిర్వహిస్తారు. స్వామివారి దేవాలయం నుండి పురవీధులగుండా స్వామివారిని ఊరేగించి భక్తులకు దర్శనభాగ్యం కలిగిస్తారు.ఉచ్చయిని నిర్వహించి భక్తులకు,గ్రామ ప్రజలకు భవిష్యవాణి వినిపిస్తారు.ఈ ఉత్సవాలలో పాల్గొనే భక్తులకు ఆలయ ధర్మకర్తలు తాగునీరు,ఉచితభోజన సౌకర్యం కల్పిస్తారు.ఇప్పటికే భక్తులకు కావాలి ్సన అన్ని ఏర్పాట్లు ఆలయ ధర్మకర్తలు పూర్తిచేశారు.ఈ ఉత ్సవాలలో పక్కనున్న గ్రామాలనుండే కాక అధిక సంఖ్యలో కర్ణాటక భక్తులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదం పొందుతారు.

## ఘనంగా జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు

**మంత్రాలయం,ఏప్రిల్ 11,ప్రభాతవార్త:**
నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి.కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జయరాజు ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు.ముందుగా జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళుర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాలకు విద్యను అందించడం కొరకు,కుల వివక్షతలకు వ్యతిరేకంగా అనేక అనేక పోరాటాలు చేశారన్నారు.మహిళలకు సమాన అవకాశాలు కల్పించాలని బలమైన పోరాటం చేశారన్నారు.బాలికల విద్యకొరకు భార్య సావిత్రిభాయిపూలే పాఠశాలలు ఏర్పాటు చేశారన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సురేష్,కార్యదర్శి అంజి,దైమన్న ఇశ్రాయేలు తదితరులు పాల్గొన్నారు.

# యువత చదువుతో పాటు నైపుణ్యాలను పెంచుకోవాలి

-ఎంపీ బస్తిపాటి నాగరాజు

కరూ ్నలు హాస్పిటల్, ఏప్రిల్ 11, ప్రభాతవార్తః

చదువుతో పాటు యువత నైపుణ్యాలను పెంచుకోవాలని అప్పుడే ఈపోటీ ప్రపచంలో మంచి ఉద్యోగ అవకాశాలు అందుకోగలుగుతారని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. జిల్లా యువజన సంక్షేమశాఖ సెట్కూరు ఆధ్వర యంలో 21 సెంచరి ఐ ఏ ఎస్ అకాడమి హైదరాబాద్ వారి సహకారంతో నగర శివారులోని కెవి సుబ్బారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన పోటీ



పరీక్షలు ఉపాధి అవకాశాలపై అవగాహన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపీ మాట్లాడుతూ విద్యార్థులకు ఉపయోగపడే విధంగా నిష్ణాతులైన శిక్షకుల చేత కర్నూలు జిల్లాలోని అన్ని డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలల్లో నిర్వహిస్తున్న జిల్లా యువజన సంక్షేమ శాఖ సెట్కూరు, 21 సెంచరి ఐ ఏ ఎస్ అకాడమి వారిని అభినందించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే కళాశాలల్లో కూడ ఈకార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. త్వరలో నిర్వహించబోయే డిఎస్సీ పరీక్షలకు కూడ శిక్షణ ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్న ఎంపీ. డిఎస్సీ పరీక్షల శిక్షణ కొరకు ఆన్‌లైన్ ద్వారా తమపేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. జిలా ్ల యువజన సంక్షేమ అధికారి సెట్కూరు సిఈఓ వేణుగోపాల్ మాట్లాడుతూ త్వరలో జిల్లా కలెక్టర్ అదేశాల మేరకు పాఠశాల విద్యాశాఖ సహకారంతో వర్చువల్ (ఆన్‌లైన్)తరగతులను 10వ తరగతి, ఇంటర్ విద్యార్థులకు పోటీ పరీక్షలు, ఉపాధి అవకాశాలపై అవగాహన సదస్సులు నిర్వహించడానికి ఏర్పాట్లు జరుగుతాయని తెలిపారు. ఈకార్యక్రమంలో 21 సెంచరి ఐ ఏ ఎస్ అకాడమి ప్రతినిధి కృష్ణ ప్రసాద్, కెవి సుబ్బారెడ్డి విద్యాసంస్థల అధినేత కెవి సుబ్బారెడ్డి, కళాశాల ప్రిని ్సపాల్ కన్నా కుమార్, సెట్కూరు సూపరింటెండెంట్ శ్యాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పీఠాధిపతి జన్మదిన వేడుకలు

- ఉచిత కర్తదాన శిబిరం ఏర్పాటు
- పీఠాధిపతికి తులాభారం
- పీఠాధిపతిని ఘనంగా సన్మానం



**మంత్రాలయం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. 54వ జన్మదిన వేడుకలను శ్రీమఠం సిబ్బంది, అనేకమంది భక్తులమధ్య వైభవంగా నిర్వహించారు. ఎస్‌విఎస్ విద్యార్థులు స్వామివారికి అభ్యంగణస్నానం చేయించారు. భక్తులు సమర్పించిన మొక్కలతో పీఠాధిపతి తులసివనంలో మొక్కలను నాటారు. వృక్ష ప్రసాదం చేశారు. పీఠాధిపతి జన్మదినం సందర్భగా శ్రీమఠం సిబ్బంది పీఠాధిపతిని పూలమాలతో ఘనంగా సన్మానించారు. భక్తులు ఏర్పాటు చేసిన ఉచిత రక్తదాన శిబిరాన్ని పీఠాధిపతి ప్రారంభించారు. అనంతరం భక్తులు పీఠాధిపతికి తులాభారం నిర్వహించారు. ఈ వేడుకల్లో అనేకమంది భక్తులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలో ఏఏఓ మాధవశెట్టి, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి. మేనేజర్‌లు వెంకటేష్‌జోషి, సురేష్ కోణాపూర్, అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి, పిఆర్ఓ వ్యాసరాజాచారి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యం

డీఈఓ శామ్యూల్‌పాల్

- ప్రతి విద్యార్థి బాగా చదవాలని పిలుపు





**కౌతాళం, ఏప్రిల్11, ప్రభాతవార్త;** ప్రస్తుత పోటీల ప్రపంచంలో ప్రతిఒక్కరికీ చదువే సర్వస్వమని డీఈఓ ఎస్. శామ్యూల్ పాల్ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతిరోజూ విద్యార్థులతో మాట్లాడి వారి సర్వతో ముఖాభివృద్ధికి బాటలు వేయాలన్న సత్సంకల్పంతో డీఈఓ కౌతాళంలోని కేజీబీవీ పాఠశాలను శుక్రవారం సందర్శించారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులతో మమేకమై విద్యాప్రగతిని చర్చిస్తున్నారు. ప్రతి సబ్జెక్టు గురించి విద్యార్థులను అడుగుతూ ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యాంశాలు అవగాహన చేసుకుంటున్నారో లేదోనని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో 9వ తరగతి గదిలోకి వెళ్లి కింద కూర్చొని పాఠ్యాంశాలను వివరించారు. విద్యార్థుల సందేహాలను అక్కడికక్కడే నివృత్తి చేశారు. 10వ తరగతి ఎలా అర్థం చేసుకోవాలి, ప్రణాళికలు ఎలా ఉండాలి, అర్థమయ్యేలా సులభంగా ఎలా చదవాలో విద్యార్థులకు వివరించారు. ప్రతి విద్యార్ ్థికి చదువు ఎంతో అవసరమని, బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించా లని పిలుపునిచ్చారు. 16 మంది బడిమానేసిన పిల్లలు, వారి తల్లిదండ్రులకు చదువు యొక్క ప్రాముఖ్యతను తెలియజేసి బడిలో చేర్పించారు. ఈయన వెంట ఉపాధ్యాయులు ఉన్నారు.

# సైబర్ నేరగాళ్ల వలలో పడకండి : సిఐ



**కోవెలకుంట్ల, ఏప్రిల్ 11, ప్రభాతవార్త**

కంప్యుటరు యుగముతో మొబయిల్ పోన్ ద్వారా సైబరు నేరాలు జరుగుతున్నాయని వాటిని నమ్మి మీరు మోసపోకుండా మరో 10మందికి అవగాహణ కలి ్పంచాలని సిఐ హనుమంతు నాయక్ సూచించారు. శుక్రవారము స్థానిక యస్‌అర్ అగ్నికల్చరు కాలేజి విద్యార్థి విద్యార్థులకు సైబర్ నేరాలు రోడ్డు సేఫ్టిపై అవగాహణ కార్యక్రమము నిర్వహించారు. ఈసందర్భముగా సిఐ మాట్లాడుతూ పోన్‌లయందు ప్రసారము అయ్యే యార్డుకు అకర్షితులు కావద్దని ముఖ్యంగా సైబర్ నేరాళ్ల వలలో పడవద్దని చెప్పారు. విద్యార్థులను అకర్శించాడానిక వివిద రూపాల్లో పోన్ మెసేజ్‌లో వస్తుంటాయి అలాగే పోన్‌ద్వారా కలెక్టరు, యస్‌పి డియస్‌పి సిఐ యస్‌ఐలము మాట్లాడుతున్న మీరు ఈ నేరము చేశారు పలానా కేసు ఉందని బెరింపు పోన్ వస్తుంటాయని ఇంత మొత్ ్తం చెల్లిస్తే కేసులు ఉండని ఇలా సైబరు నేరగాల్లు పోన్‌లు చేస్తుంటారని వాటిని నమ్మవద్దని చెప్పారు. అలాగే మోటారు బైకులు నడుపు ప్రతి ఒక్కరు హెల్మెట్ ఖచ్చితంగా వాడాలని చెప్పారు. హెల్మెట్ వాడి ఇంటి దగ్గర నుండి ఎంతో క్షేమంగాకాలేజికి వచ్చారో అదే రీతిలో తిరిగి ఇంటి చేరాలంటే ఖచ్చితంగా హెల్మెట్ దరించాలని చెప్పారు. మీరు ఎన్నో అశలు పెట్టుకుని మీ తల్లిదండ్రు జీవిస్తున్నారని వారి అశలను అడిఅవలు చేయవద్దని చెప్పారు. ఈకార్యక్రమంలో యస్‌ఐ మల్లికార్జునరెడ్డి కారస్పాండెంట్ శివశంఖరరెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎపిలో స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్దం కండి

- ఎపి ఎన్నికల కమీషన్ నీలంసాహ్ని

**నంద్యాల, ఏప్రిల్ 11, ప్రభాతవార్త ప్రతినిధి**



ఎపిలో త్వరలో ఎన్నికల మోత మోగ నుంది. స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించి ఎపి ఎన్నికల కమీషనర్ నీలంసాహ్ని అధికారులకు సూచనలు చేశారు. పంచాయతీ రాజ్, మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలని ఆమె ఆదేశించారు. రానున్న సంవత్సరంలో ఎపిలో జరిగే ఎన్నికలకు సిద్దంగా ఉండాలన్నారు. ప్రణాళికబద్ధంగా మాస్టర్ ట్రైనర్ శిక్షణ, పోలీసుబలగాలు, ఎలక్ట్రోరల్ అంశాలపై దృష్టి సారించాలని సూచించారు.

# ఉరి వేసుకుని గొర్రెల కాపరి ఆత్మహత్య



**దేవనకొండ, ఏప్రిల్11, ప్రభాతవార్త;** మండలంలో ఓ గొర్రెల కాపరి కడుపునొప్పి, అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేసుకున్న ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. మృతుడి భార్య తలారి లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు దేవనకొండ సీఐ వంశీనాథ్ తెలిపారు. గత కొంతకాలంగా గొర్రెల కాపరి తలారి లక్ష్మన్న విపరీతమైన కడుపునొప్పితో బాధపడేవాడని, గొర్రెల కోసం రూ. 5 లక్షలు అప్పులు చేశాడన్నారు. ఓవైపు అనారోగ్యం, మరోవైపు అప్పుల బాధ తాళలేక జీవితంపై విరక్తి చెంది మండలంలోని బైరవకుంట ఆంజనేయస్వామి ఇనాం భూమిలో వేప చెట్టుకు ఉరి వేసుకుని మృతిచెందాడన్నారు. మృతుడి భార్య తలారి లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# ఘనంగా జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు



**నందికొట్కూరుటౌన్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త :** బడుగు బలహీన వర్గాల అశాజ్యోతి జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు శుక్రవారం నందికొట్కూరు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్యతో పాటు వివిధ ప్రజాసంఘాల నాయకులు, జ్యోతిరావుపూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్తా జయసూర్య మాట్లాడుతూ చిన్నతనంలోనే పూలే అంటరానితనానికి గురై, ఎలాగైనా ఈ వ్యవస్థలో మార్పు తేవాలనే ఉద్దేశ్యంతో గట్టి పట్టుదలతో విద్య నేర్చుకుని, అంటరానితనాన్ని రూపుమార్పేందుకే విద్య ఒక్కటే మార్గమని, ప్రతి ఒక్కరూ విద్యనభ్యసించాలని కృషి చేసి అందులో సఫలీకృతుడయ్యారన్నారు. అన్నింటికంటే ముఖ్యంగా మహిళలు విద్యనభ్యసించాలనే నినాదం పూలే నుంచే ప్రారంభమైందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, మార్కెట్‌యార్డు చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేయనున్న వీరం ప్రసాదరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రబ్బాని, కౌన్సిలర్ జాకీర్ బాష, తెదేపా నాయకులు కాతా రమేష్‌రెడ్డి, ముర్తుజావలి, వేణు తదితరులు పాల్గొన్నారు. కాగా సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ వెంకటేశ్వర్లు అధ్వర్యంలో కూడా పూలే జయంతి వేడుకలు నిర్వహించారు.

# మద్యం బాటిళ్ళు,నాటుసారా పట్టివేత

**నందికొట్కూరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:**



జిల్లా ఉన్నతాధికారులు అయిన ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ డిప్యూటి కమీషనర్ శ్రీదేవి, అసిస్టెంట్ కమీషనర్ ఆర్. హనుమంతరావు అధికారి రవికుమార్ ఆదేశాల మేరకు శుక్రవారం విస్తృతంగా నిర్వమించి జూపాడుబంగ్లా మండలం తర్తూరు గ్రామంలో గువ్వల నాగశేషులు అనే వ్యక్తి నుంచి 5లీటర్ల నాటుసారా, పగిద్యాల మండలం నెహ్రునగర్ గ్రామంలో రవీంద్రగౌడ్ అనే వ్యక్తి నుండి 10 మద్యం సీసాలను స్వాధీనం ఏసుకొని కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్‌శాఖ ఎస్సైలు జప్రుల్లా, బాష్యం శ్రీనువాసులు తెలిపారు. ఈ దాడులలో కర్నూలు ఓన్ఫోర్స్‌మెంట్ ఎస్సై మధుసూదన్‌రెడ్డి, సిబ్బంది కృపవరకుమారి, శంకర్‌నాయక్, శివన్న, ప్రసాద్, సంధ్యారాణి, శ్వేత పాల్గొన్నారు.

# కోటపాడులో 30లీటర్ల నాటుసారా పట్టివేత

- సీఐ రమేష్‌బాబు



**కొలిమిగుండ్ల, ఏప్రిల్11, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో శు క్రవారం నాటుసారా అమ్ముతున్నారన్న సమాచారం మేరకు కొలిమిగుండ్ల సీఐ రమేష్‌బాబు సిబ్బందితో కలిసి దాడి చేసి ఓ వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. సీఐ తెలిపిన వివరాల మేరకు గ్రామంలోని నీళ్ల ట్యాంకు వద్ద మాదిగ చిన్న రాయుడు అనే వ్యక్తి అక్రమంగా నాటుసారా అమ్ముతుండగా దాడిచేసి అతన్ని వద్ద నుంచి 30లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకుని అతని పై కేసు నమోదుచేసి బనగానపల్లె జూనియర్ సివిల్ జడ్జి ముందు హాజరుపరచగా జడ్జి ముద్దాయికి 14 రోజులు రిమాండ్ విధించినట్లు సీఐ తెలిపారు.

# ఘనంగా వలగొండలో కాళీకాదేవి ఊరిదేవర

**ఆస్పరి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:** మండల పరిధిలోని వలగొండ గ్రామంలో వెలసిన శ్రీకాళీకాదేవి ఊరు దేవర ఉత్సవం ఘనంగా జరిగింది. శుక్రవారం అమ్మవారి లయంలో అమ్మవారికి గంగపూజ, కుంకుమార్చన, ఆకు పూజ, అభిషేకం, మహా మంగళహారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కుంభోత్సవం ఊరేగింపుగా వెళ్ళి అమ్మవారికి నైవేద్యంసమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. దేవర ఉత్సవంలో ఆలూరు టిడిపి ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కార్యదర్శి శేషాద్రినాయుడు, సతీష్‌కుమార్, రజ్‌కుమార్, నాగేంద్ర, అంజనయ్య, యుగంధర్, మారేష్ తదితరులు పాల్గొన్నారు.



# పార్టీ అభివృద్ధి కోసం అందరం పనిచేద్దాం

- మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ



**బేతంచెర్ల, ఏప్రిల్11, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో అధికారం చేపట్టిన టీడీపీ పార్టీ అభివృద్ధి కోసం అందరం కలిసి పనిచేద్దామని డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక టీడీపీ కార్యాలయం నందు పార్టీ చేపట్టిన కేఎస్ఎస్ కమిటీల వివరాలను నాయకులు, కార్యకర్తలకు ఆమె వివరించారు. అనంతరం పార్టీ సభ్యత్వ కార్డులను అందజేయడం జరిగింది. పార్టీ కోసం పనిచేసిన ప్రతి నాయకుడికి, కార్యకర్తకు అన్ని వేళలా అండదండగా ఉంటామన్నారు. ప్రతిఒక్కరు పార్టీ కోసం పనిచేయాలని, పార్టీ వారి కోసం పనిచేస్తుందన్న విషయాన్ని గుర్తేరగాలని హితవు పలికారు. ఈ సమావేశంలో టీడీపీ పట్టణ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్నలక్ష్మి, మండల కన్వీనర్ యల్ల నాగయ్య, అంబాపురం సర్పంచ్ శ్రీనివాసులు, మేకల నాగరాజు, వర్ధన్‌రెడ్డి, పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాల్లో

: పాలొన్న పిసిసి డెలిగేట్ దాసరిచింతలయ్య



**నంద్యాల, ఏప్రిల్ 11, ప్రభాతవార్త**

ఆధునిక భారత సామాజిక విప్లవయోధుడు మహాత్మాజ్యోతిరావు పూలే అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేశారని పిసిసి డెలిగేట్ దాసరిచింతలయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దిగువ కులాలకు సమాన హక్కుల సాధనకు పూలే కృషి చేశాడన్నారు. సామాజిక సంస్కరణ ఉద్యమంలో పూలే ముఖ్యమైన వ్యక్తిగా చరిత్రకెక్కారన్నారు. పూలే, ఆయన భార్య సావిత్రిబాయిపూలే దేశంలో మహిళావిద్యకు మార్గదర్శకురాలని కొనియాడారు. మహిళలకు, తక్కువ కులప్రజలకు విద్యను అందించే ప్రయత్నం మహోన్నత వ్యక్తిగా నిలిచారన్నారు. బాలికల కోసం పాఠశాలను ప్రారంభించి ఆడపిల్లల విద్యాభివృద్ధికి కృషి చేశారన్నారు. విద్యయొక్క ఆవశ్యకతను పూలే దంపతులు గుర్తించి ఆదిశగా ముందుకు సాగి మహిళా విద్యాభివృద్ధికి కృషి చేశారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరిచింతలయ్య, జిల్లా ఉపాధ్యక్షులు హామీదు, అబ్రహం, శ్రీనివాసులు, శంకర్, సలాం, పుల్లయ్య, కాంగ్రెస్‌నాయకులు పాల్గొన్నారు.

# నవ వధువులకు పెళ్లికానుక పంపిణీ - మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి

- కీ.శే.బీసీ గుర్రెడ్డి, బీసీ లక్ష్మమ్మల జ్ఞాపకార్థం నవ వధువులకు పెళ్లికానుక
- 2024-25 ఏడాది కాలంలో 353 మందికి పెళ్లికానుకల అందజేత



**బనగానపల్లెరూరల్, ఏప్రిల్11, ప్రభాతవార్త:** బనగానపల్లె నియోజకవర్గం పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన నవ వధువుల కోసం ఉచితంగా పెళ్లికానుకలను పంపిణీ చేస్తున్నట్లు అరుణభారతి సాహితీ సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు, బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం బనగానపల్లె పట్టణానికి చెందిన షేక్ కరీముల్లా కుమార్తెకు, కీ.శే. రజక వెంకటేశ్వర్లు, సుబ్బమ్మ దంపతుల కుమార్తె, బనగానపల్లె మండలం తమ్మడపల్లె గ్రామానికి చెందిన రజక వెంకటేశ్వర్లు, లక్ష్మీదేవి దంపతుల కుమార్తెకు పెళ్లికానుకలను అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ తమ తల్లిదండ్రులైన కీ.శే.బీసీ గుర్రెడ్డి, బీసీ లక్ష్మమ్మల జా ్ఞపకార్థం నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో వివాహం చేసుకోబోయే నూతన వధువులకు ఉచితంగా పెళ్లికానుక అందజేయడం జరుగుతుందన్నారు. 2022వ సంవత్సరం నుంచి ఈ పెళ్లికానుకల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. అదే విధంగా 2024-2025 ఏడాది కాలంలో 353 మందికి పెళ్లికానుకలు అందజేశామన్నారు. గడిచిన నాలుగు సంవత్సరాల నుంచి నేటి వరకు మొత్తంగా 1350మందికి పెళ్లికానుకలు అందజేశామని బీసీ రాజారెడ్డి తెలిపారు. పెళ్లికానులో రూ. 3వేలు విలువ చేసే పెళ్లి కుమార్తెకు చీర, పెళ్లి కుమారుడికి ప్రముఖ షియరామ్ కంపెనీ షర్ట్, పాయింట్ ఉంటాయన్నారు. కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు ఈ పెళ్లికానుక అందజేస్తున్నట్లు బీసీ రాజారెడ్డి తెలిపారు. వధువు తరుపున పెళ్లికార్డు తీసుకుని వచ్చి తనను సంప్రదిస్తే వారికి పెళ్లికానుకను అందజేస్తామన్నారు. నియోజకవర్గం పరిధిలోని బనగానపల్లె, కోవెలకుంట్ల, సంజామల, అవుకు, కొలిమిగుండ్ల మండలాల్లోని ఆయా గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని బీసీ రాజారెడ్డి కోరారు.

# రిజిస్ట్రేషన్ ఆఫీసులకు సెలవు లేదు

**కర్నూలు, ఏప్రిల్11, ప్రభాతవార్త :**

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు రెండవ శనివారం ఏప్రిల్ 12న కూడా ఉదయం 11 నుండి సాయంత్రం ఐదున్నర గంటల వరకు రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు, జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయాలు, డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ కార్యాలయాలు అన్ని పనిచేయాలని ఆదేశించిన నేపథ్యంలో, కర్నూల్ మరియు నంద్యాల జిల్లాల పరిధిలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు, జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయాలు, ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5:30 గం.ల వరకు ఈ రెండవ శనివారం ఏప్రిల్ 12న పనిచేస్తాయని డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖ, కర్నూలు వారు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు శాఖకు సంబందించి రిజిస్ట్రేషన్ తో సహా అన్నీ సేవలు పొందవచ్చు.

# దేవరగట్టులో రూ పది లక్షలతో సిసి రోడ్డు పనులు



**హోళగుంద ఏప్రిల్, 11, ప్రభాతవార్త :**

రాష్ట్రంలోనే ఎంత ప్రసిద్ధిగాంచిన శ్రీ మాల మల్లేశ్వర స్వామి దేవరగట్టు ఆలయా ఆవరణంలో 10 లక్షల రూపాయలతో ఆలూరు నియోజకవర్గ ఇన్చార్జి వీరభద్ర గౌడ్ ఆధ్వర్యంలో చేపడుతున్నట్లు మాజీ ఎంపిటిసి నర్సా నాయక్ మల్లికార్జున లు తెలిపారు ఈ సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపైనే గ్రామాల్లో తోపాటు రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని వారు తెలిపారు దీనిలో భాగంగానే మన ప్రభుత్వంలో ఎన్ని సార్లు అధికారులకు విన్నవించుకున్న సిసి రోడ్డు కోసం ఎవరు పట్టించుకోలేదని వారు తెలిపారు ఓటమి ప్రాంతంలో గ్రామాల పాటు ఆలయ ఆవరణం లోసీసీ రోడ్డు నిర్మించడం ఎంతో సంతోషకరమైన విషయం అని పేర్కొన్నారు దేవరగట్టు శ్రీ మాల మల్లేశ్వర స్వామి వచ్చే భక్తులకు ఈ సి సి రోడ్డు నిర్మించడం భక్తులు ఆనందం వ్యక్తం చేశారు

# అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య

**గోనెగండ్ల, ఏప్రిల్, 11, ప్రభాతవార్త**



గోనెగండ్ల మండల పరిధిలోని ఐరన్‌బండ గ్రామానికి చెందిన గొల్ల రామాంజినేయులు (42) అనే రైతు అప్పుల బాధ తాళలేక గురువారం మధ్యాహ్నం పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నంకు పాల్పడినట్లు సీఐ విజయభాస్కర్ తెలిపారు. పోలీసులు, మృతుని కుటుంబసభ్యులు ఇచ్చిన తెలిపిన వివరాల మేరకు గొల్ల రామాంజినేయులకు భార్య వీరేషమ్మ, ఒక కుమారుడు, ఒక కూతురు ఉన్నారు. ఒక ఎకరం 65 సెంట్ల పొలం ఉంది. వ్యవసాయ చేసుకుంటు జీవనం సాగించే వారు. అయితే పిల్ ్లలు పెద్దవారు అవుతున్నారు. జీవనంకు ఇబ్బందిగా ఉంటుంది కావున మరింత పొలంలో సేద్యం చేసుకోవాలని కోరికతో తన అన్న వెంకటేశ్వర్లకు ఉన్న నాలుగు ఎకరాల పొలంను కూడా తాను కౌలుకు తీసుకొని గత 8 ఏళ్లుగా సాగు చేసుకుంటున్నాడు. గత మూడేళ్ల నుంచి పత్తి, మిరప, పంటను సాగు చేశాడు. అప్పులు చేసి పెట్టు బడులు పెట్టేవాడు. అసలు వడ్డీ ప్రతి ఏడాది పెరగడం ప్రారంభమైంది కాగా వర్షాలు సకాలంలో కురియక పోవడం పండిన పంటకు గిట్టు బాటు ధర లభించ పోవడంతో అప్పులు మరింత పెరిగాయి. ఉల్లి, వేరుశనగ పంటలు సరిగా పండలేదు. గత మూడేళ్లుగా చేసిన అప్పులకు అసలు వడ్డీలు కలసి దాదాపు రూ. 10లక్షల వరకు అప్పు అయింది. అప్పులు ఇచ్చిన వారు వడ్డీ, అసలు కట్టాలని ఒత్తిడి చేయడం మొదలు పెట్టారు. దీంతో ఇంత అప్పు ఏలా తీర్చాలి దేవుడా అంటు ప్రతి రోజు ఇంట్లో కుటుంబసభ్యుల దగ్గర బాధపడేవాడు. ఈ బతుకు బతికే కంటే చచ్చేది మంచిది అంటు మనోవేదనకు గురయ్యేవాడు. అయితే గురువారం మధ్యహ్నా ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో రామాంజినేయులు పురుగుల మందు తాగాడు. దీంతో వాంతులు చేసుకుంటున్నాడు. దీన్ని గమనించిన కుటుంబసభ్యులు వైద్యం కోసం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్య సేవల కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక శుక్రవారం మృతి చెందాడు. మృతుని భార్య వీరేషమ్మ ఇచ్చిన ప ఇర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# మైపర్‌లో జ్యోతిరావు పూలే వేడుకలు



**కర్నూలు విద్య, ఏప్రిల్ 11, ప్రభాతవార్తః**

కర్నూలు నగరలో ఏ క్యాంపు నందు గల మైపర్ ఫార్మసీ కళాశాలలో శుక్రవారం ఘనంగా జ్యోతిరావు పూలే వేడుకలు జరిగాయి. ఈసందర ్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు అలంకరించి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. మహాలక్ష్మి మాట్లాడుతూ జ్యోతిరావు పూలే గొప్ప సంఘ సంస్కర్త మొట్ట మొదటిగా కళాశాలను పూణేలో ప్రారంభించడం జరిగింది. మహిళా అభ్యున్నతికి, మహిళా విద్య కొరకు, సోషల్ రిఫార్మర్‌గా ఎంతో కృషిచేశారని తెలిపారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కాసర్ల సురేష్, అకాడమిక్ డీన్ రాజ్‌కుమార్, రఘువీర్, ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.